సాక్షి 24|7
శ్రీకాకుళం
ఆదివారం 27-8-2017

కొలువుదీరిన
ఏకదంతుడు



శ్రీకాకుళంలోని ఇచ్ఛిపురం సాలివీధిలో కొలువైన గణనాథుడు

పార్వతీ తనయుడు.. ఏకదంతుడైన విఘ్నేశ్వరుడు వాడవాడలా కొలువుదీరాడు. శుక్రవారం నుంచి గణపతి నవరాత్రులు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. పోటాపోటీగా ఏర్పాటు చేసిన భారీ వినాయక విగ్రహాలు.. సుందరంగా అలంకరించిన మండపాలతో గ్రామాలు.. పట్టణాలు సందడిగా ఉన్నాయి. విద్యుత్ కాంతులతో ధగధగ మెరిసిపోతున్నాయి.

మరిన్ని ఫొటోలు - 8,9లో

గుడ్డి[డ్డు] లెక్కలు!


- ఇవ్వని గుడ్డుకు లెక్క కడుతున్న ప్రభుత్వం
- ప్రతీ రోజు కుకింగ్ చార్జిల్లో రూ.2.35 పైసలు కోత
- ప్రభుత్వ తీరుపై మండిపడుతున్న 'భోజన' నిర్వాహకులు

సర్కార్ బడుల్లో విద్యార్థులకు అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం తీరు నానాటికీ తీసుకట్టుగా మారింది. పిల్లలకు భోజనంతోపాటు ఇస్తున్న కోడిగుడ్డు లెక్కల్లో భారీగా తేడాలు ఉంటున్నాయి. మూడు రోజులే గుడ్డును పిల్లలకు పెడుతుండగా.. ఆరు రోజులు కుకింగ్ చార్జిల నుంచి కోత పెడుతున్నారు. ఈ పరిస్థితి చూసి 'భోజనం' నిర్వాహకులు విస్తుపోతున్నారు. ఇదేమి తీరని ప్రశ్నిస్తున్నారు.

వీరఘట్టం:

ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చూస్తుందనే విమర్శలు వస్తున్నాయి. పిల్లలకు సరైన భోజనం కూడా అందించకుండా తప్పించుకుంటున్న పాలకులు.. చివరకు వారికి ఇస్తున్న గుడ్డులో కూడా తప్పుడు లెక్కలు చూపిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. కేవలం మూడు రోజులు మాత్రమే గుడ్లు పంపిణీ చేసి ఆరు రోజులు

- మిగతా 2లో



ఏజెన్సీలు పాఠశాలలకు సరఫరా చేస్తున్న నాణ్యతలేని కోడిగుడ్లు

ప్రేమ జంట ఆత్మహత్య - వివరాలు 3లో

బాబా మందిరంలో
దొంగలు పడ్డారు!


- ఆనందపురం షిర్డీసాయి మందిరంలో భారీచోరీ
- 8 కిలోల వెండి ఆభరణాలు అపహరణ
- హుండీ, పూజా సామగ్రి దొంగిలించిన వైనం
- రంగంలోకి క్లూస్‌టీం

జి.సిగడాం(ఎచ్చెర్ల): నిత్యం భక్తులతో రద్దీగా ఉండే జి.సిగడాం మండలం ఆనందపురం గ్రామంలోని షిర్డీసాయి మందిరంలో దొంగలు పడ్డారు. వినాయక చవితి పర్వదినాన ఈ

- మిగతా 2లో



అపహరణకు గురైన మకరతోరణం (షిర్డీసాయి ప్రతిమ వెనుకవైపు ఉన్నది (ఫైల్‌ఫొటో)



చోరీతో బోసిపోయిన గర్భగుడి

గుడ్డి(డ్డు)లెక్కలు!

▶మొదటిపేజీ తరువాయి

అందిస్తున్నట్లు లెక్కలు చూపిస్తున్నారని.. తమకు రావాల్సిన కుకింగ్ చార్జీల్లో కోత విధిస్తున్నారంటూ నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు మండుతున్నాయి. ప్రభుత్వం ఇచ్చే అర కొర కుక్కింగ్ చార్జీలు చాలడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న మధ్యాహ్న భోజనం నిర్వాహకులపై పుండు మీద కారం జల్లినట్లు ప్రతిరోజు కుకింగ్ చార్జీల్లో రూ.2.35 పైసలు కోత విధించడంపై నిర్వాహకులు మండిపడుతున్నారు. దీనికి తోడు నాసిరకం, కుళ్లిన కోడిగుడ్లు సరఫరా చేస్తుండడంపై ఆందోళన చెందుతున్నారు.

వాస్తవం ఇలా..

సర్కారు బడుల్లో అమలవుతున్న మధ్యాహ్నభోజనం పథకంలో అన్నం కోసం కావాల్సిన బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తోంది. అయితే భోజనానికి అన్నంతో పాటు కావాల్సిన కూర, చారు, స్వీటు తయారు చేయడానికి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కుకింగ్ చార్జీలుగా రూ.6.48 పైసలు, ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.8.53 పైసలు చెల్లిస్తోంది. గతంలో కుకింగ్ చార్జీలతో భోజన పథకానికి కావాల్సిన కూరగాయలు, నూనెలు, పప్పుదినుసులు, గుడ్లు, స్వీట్లు మార్కెట్లో కొనుగోలు చేసేవారు. అయితే ఈ ఏడాది ఆగస్టు ఒకటో తేదీ నుంచి ప్రభుత్వమే మధ్యాహ్న భోజన పథకానికి గుడ్లు సరఫరా చేయడం ప్రారంభించింది. వారంలో సోమ, బుధ, శుక్రవారాల్లో గుడ్లు వండి పెట్టి భోజనంతో పాటు విద్యార్థులకు అందజేయాలి. ఇలా అందజేసిన ప్రతి గడ్డుకు రూ.2.35 పైసలను కుకింగ్ చార్జీల నుంచి మినహాయించాలి. అయితే గుడ్డుతో భోజన పెట్టినరోజే కాకుండా వారంలో ఆరురోజుల పాటు కుకింగ్ చార్జీల నుంచి రూ.2.35 పైసలు కట్ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో కుకింగ్ చార్జీల్లో కోత పడింది. ఇప్పటికే కుకింగ్ చార్జీలు అర



సర్కారు బడిలో మధ్యాహ్న భోజనం వండుతున్న మహిళలు

కొరగా వస్తున్నాయని ఆందోళన చేస్తున్న భోజన పథకం నిర్వాహకులు తాజా పరిస్థితితో ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో పరిస్థితి..

జిల్లాలో 2,428 ప్రాథమిక, 430 ప్రాథమికోన్నత, 450 జిల్లా పరిషత్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి.వీటిలో ప్రాథమిక పాఠశాలల్లో 1,15,267 మంది, ఉన్నత పాఠశాలల్లో 1,05,118 మంది విద్యార్థులు ఈఏడాది విద్యనభ్యసిస్తున్నారు. వీరందరికీ మధ్యాహ్న భోజనం వండిపెట్టేందుకు జిల్లాలో 3,500 వంట ఏజెన్సీలున్నాయి. ఈ ఏజెన్సీల్లో సుమారు 10 వేల మందికిపైగా మహిళలు భోజనం వండుతున్నారు. బయట వ్యవసాయ పనులకు వెళితే రోజుకు రూ.150 నుంచి రూ.180 వరకు చాలామంది సంపాదించుకుంటున్నారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు మాత్రం రోజుకు రూ.50లు కూడా గిట్టుబాటు కావడం లేదు. ఇలాంటి పరిస్థితిల్లో కుకింగ్ చార్జీల్లో కోత విధించడంతో వీరంతా లబోదిబోమంటున్నారు.

ఇదీ నిబంధన..

25 మంది విద్యార్థులున్న పాఠశాలల్లో ఇద్దరు, 100 మంది పైబడి ఉంటే ముగ్గురు, 200 మంది పైబడి ఉన్న పాఠశాలల్లో నలుగురు వంట నిర్వాహకులు ఉండాలనేది ప్రభుత్వ నిబంధన. ఈ లెక్క ప్రకారం 25 మంది ఉన్న ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం వంటకు పప్పు, ఉప్పు, నూనె, కాయగూరల కోసం ప్రభుత్వం రోజుకు రూ. 162 చెల్లిస్తోంది. ఇప్పుడు అదనంగా ప్రతిరోజూ రూ.2.35 పైసల వంతున 25 మంది విద్యార్థులకు రూ.58.75 పైసలు గుడ్డు పేరిట కుకింగ్ చార్జీల నుంచి కట్ చేస్తోంది. దీంతో వీరికి మిగిలేది రూ.103.25 పైసలే. ఈ లెక్కన ఒక్కో మహిళకు ఖర్చులతో కలిపి రూ.51.50 పైసలు గిట్టుబాటు అవుతోంది. అంటే శ్రమకు తగ్గ ఫలితం లేకపోవడంతో మధ్యాహ్నభోజన నిర్వాహకులు ప్రభుత్వ తీరును దుయ్యబడుతున్నారు.

ఇది చాలా అన్యాయం



వారంలో మూడు రోజుల పాటు గుడ్లు అందజేస్తున్నారు. అయితే గుడ్డుకు రూ.2.35 పైసలు గుడ్డు ఇచ్చిన రోజు కుకింగ్ చార్జీల నుంచి కట్ చేయాలి. అటువంటిది రోజూ రూ.2.35 పైసలు కుకింగ్ చార్జీల నుంచి కట్ చేయడం చాలా అన్యాయం.

– పిన్నింటి మాధవి, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకురాలు, వీరఘట్టం

మార్కెట్‌లోనే తక్కువ ధర



బహిరంగ మార్కెట్లో ఒక గుడ్డు రూ. 4లకు దొరుకుతోంది. ప్రభుత్వం మాత్రం ఒక గుడ్డుకు రూ.4.70 పైసలు కుకింగ్ చార్జీల నుంచి కట్ చేస్తోంది. మార్కెట్ ధర కంటే అధికం వసూలు చేయడం పద్ధతి కాదు. అందులోనూ చిన్న గుడ్లు, నాసిరకంగా ఉన్నవి సరఫరా చేస్తున్నారు. వీటిని పిల్లలు తినడానికి ఇష్టపడడంలేదు.

– ఎన్.గుణావతి, మధ్యాహ్నభోజన పథకం నిర్వాహకురాలు, హుస్సేనుపురం, వీరఘట్టం మండలం

ఇది ప్రభుత్వ విధానం

ప్రతిరోజు కుకింగ్ చార్జీల నుంచి రూ.2.35 పైసలు కట్ చేయాలనేది ప్రభుత్వ నిబంధన. మూడు రోజులు పాటు గుడ్డును ప్రభుత్వం అందజేస్తుంది. రూ.14.10 పైసలు కట్ అవుతుంది. అంటే ఒక గుడ్డు ఖరీదు రూ.4.70 పైసలు పడుతుంది.

– ఎ.ప్రభాకరరావు, జిల్లా విద్యాశాఖాధికారి, శ్రీకాకుళం

బాబా మందిరంలో దొంగలు పడ్డారు!



మకరతోరణానికి సంబంధించి దొంగలు వదిలేసిన సామగ్రి



ఖాళీ హుండీని పడేసిన దృశ్యం



ఆరా తీస్తున్న సీఐ తదితరులు

▶మొదటిపేజీ తరువాయి

సంఘటన చోటు చేసుకోవడం భక్తులను నివ్వెరపరిచింది. వంద అడుగుల వెంకటసాయి మహాస్తూపం, షిర్డీసాయి మందిరాల్లో చోరీ జరిగినట్టు సమాచారం అందుకున్న పోలీసులు అప్రమత్తమయ్యారు.

వెండి ఆభరణాలను దోచుకున్న దొంగలు

మందిరంలోని షిర్డీసాయి ప్రతిమకు సంబంధించి వెనుక భాగంలో 8 కిలోల వెండి మకరతోరణం ఉండేది. శుక్రవారం తెల్లవారుజామున ఆలయానికి వెళ్లిన పూజారి శర్మతో పాటు ఆలయ ధర్మకర్త మక్క వెంకటసాయిలు గర్భగుడి తలుపులు తీసే ప్రయత్నం చేయగా..తాళాలు పగలగొట్టి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. దీంతో రాజాం రూరల్ సీఐ వీరకుమార్, ఏఎస్‌ఐ అల్లు లక్షున్నాయుడులతో పాటు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆలయం తలుపులు తెరిచి లోపలకు వెళ్లి పరిశీలించి చోరీ జరిగినట్లు గుర్తించారు. వెండి మకర తోరణంతో పాటు ఇతర వెండి పూజా సామగ్రిని, గుడి ముందర ఉండే హుండీని దొంగిలించుకుపోయినట్లు నిర్ధారించారు.. హుండీలో నెల రోజులకు సంబంధించిన ఆదాయం ఒక లక్ష రూపాయల వరకూ ఉండవచ్చునని ఆలయ కమిటీ సభ్యులు చెబుతున్నారు.

పథకం ప్రకారమే..

చోరీకి పథకం ప్రకారమే పాల్పడినట్టు స్థానికులు భావిస్తున్నారు. ఈ ఆలయానికి ప్రతి గురువారం భారీగా భక్తులు వస్తుంటారు. అమ్ముల సాంబశివరావు ట్రస్టు ఆధ్వర్యంలో వంద అడుగుల మహాస్తూపం ఉండడంతో ప్రతీ రెండు, మూడు నెలలకు ఒకసారి ఉత్సవాలు కూడా నిర్వహిస్తుంటారు. అలాగే పండుగ రోజుల్లో అధికంగా భక్తులు వచ్చి బాబాను దర్శించుకుంటారు. అలాగే రోజు రాత్రి 11 గంటల వరకూ జనాల సందడి ఉంటుంది. చోరీ జరిగిన ముందురోజు కూడా ఇదే తరహాలో రాత్రి 11 గంటల వరకూ కమిటీ సభ్యులు అక్కడే ఉన్నారు. మరుసటిరోజు వినాయక చవితి సందర్భంగా పూజలు నిర్వహించేందుకు కూడా సన్నద్ధమయ్యారు. ఈ క్రమంలోనే శుక్రవారం ఉదయం 4.30 గంటలకే ఆలయాన్ని తెరిచేందుకు కమిటీ ప్రతినిధులు వచ్చేసరికే దొంగలు తమ పనిని కానిచ్చేశారు. కేవలం 5 గంటల వ్యవధిలోనే దొంగలు ఈ దారుణానికి తెగబడ్డారు. ఈ పరిస్థితి చూస్తే పక్కాప్లాన్ వేసుకున్నట్టు స్పష్టమవుతుంది.

క్లూస్‌టీం పరిశీలన

సంఘటనా స్థలం వద్ద వివరాలు సేకరించిన పోలీసులు జిల్లా అధికారులకు సమాచారం అందించారు. దీంతో క్లూస్‌టీం మందిరానికి చేరుకొని వేలిముద్రలు సేకరించారు. దొంగతనం జరిగిన తీరుపై ఓ అంచనాకు పోలీసులు వచ్చినట్టు తెలిసింది. వెండి మకర తోరణాన్ని రెల్లిగెడ్డ వరకూ తీసుకొని వెళ్లి అక్కడ దానికి ఉండే కర్రలను వదిలేసినట్లు గుర్తించారు. అలాగే హుండీని కూడా పగలుగొట్టి అందులోని ఆదాయాన్ని పట్టుకుపోయి హుండీని కూడా అక్కడే వదిలేశారు. కాలువ పరిసరాల్లో దొంగతనానికి పాల్పడిన వ్యక్తులకు చెందినవిగా భావిస్తున్న అడుగులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. దొంగలు రెల్లిగెడ్డకు రెండో వైపు పొందూరు పోలీస్‌స్టేషన్ సమీపంలో నుంచి ఆటో ద్వారా ఉడాయించి ఉండవచ్చునని అనుమానిస్తున్నారు. కాగా దొంగలు పట్టుకుపోయిన వెండి మకర తోరణం ఖరీదు రూ. 4 లక్షలు, హుండీ ఆదాయం, ఇతర సామగ్రి కలిపి మరో రూ. 2 లక్షలు వరకూ ఉంటుందని మందిర కమిటీ సభ్యులు చెబుతున్నారు. చోరీ ఘటనపై కేసు నమోదు చేసిన జి.సిగడాం పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

ఆస్పత్రిలో గుర్తు తెలియని మహిళ మృతి

సాలూరు: సాలూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుర్తు తెలియని మహిళ మృతి చెందింది. శనివారం ఆస్పత్రి వైద్యులు పోలీసులకు సమాచారం అందించారు. వివరాల్లోకి వెళ్తే...ఈ నెల 23న 108 సిబ్బంది తలకు గాయాలైన మహిళను ఆస్పత్రికి తీసుకువచ్చారు. అయితే ఆమె అపస్మారక స్థితిలో పడి ఉండడంతో పాటు ఆమె వద్ద ఎవరూ లేకపోవడంతో మెరుగైన వైద్యసేవలందక ప్రాణం వీడినట్టు భావిస్తున్నారు. కాగా మృతురాలికి 35ఏళ్ల వయసు ఉంటుందని, ఆమెకు మతిస్థిమితం లేకుండా పలు ప్రాంతాలలో తిరుగుతుండేదని వైద్య సిబ్బంది తెలిపారు.

పెద్దలు ఒప్పుకోలేదని

- మనస్తాపానికి గురై ప్రేమికుల ఆత్మహత్య
- రైలు కిందపడి మృతి చెందిన డిగ్రీ విద్యార్థులు
- పొందూరులో ఘటన


విజయ్‌కుమార్(ఫైల్)


మహాలక్ష్మి(ఫైల్)

వారు కలిసి చదువుకున్నారు. ఒకరికొకరు ఇష్టపడ్డారు. పెళ్లిచేసుకొని జీవిద్దామనుకున్నా... పెద్దలు వారి ప్రేమను ఒప్పుకోలేదు. జీవితంపై అనాసక్తి పెంచుకున్నారు. ఓ వైపు మైనర్లు కావడం, మరోవైపు అన్ని విధాలా ఆటంకాలు రావడంతో చేసేదిలేక మరణమే శరణమని భావించారు. వినాయక చవితి పండగ నాడే తమకు సరైన రోజని భావించి ఆత్మహత్యకు పాల్పడ్డారు. పొందూరు రైల్వేస్టేషన్ సమీపంలో శుక్రవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.

రాజాం సిటీ/పొందూరు: పొందూరుకు చెందిన ఆచంటి మహాలక్ష్మి(19), రాజాం నగరపంచాయతీ పరిధి కొండంపేటకు చెందిన ఇజ్జిపురపు విజయ్‌కుమార్(19) రాజాంలోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చదువుతున్నారు. వీరిద్దరి మధ్య స్నేహం కాస్త ప్రేమగా మారింది. ఈ విషయం ఇరు కుటుంబాల్లో తెలియడంతో ఇటీవల వివాదాలు చోటుచేసుకున్నాయి. మహాలక్ష్మికి చెందిన కుటుంబీకులు నెలరోజుల క్రితం రాజాంలోని వారు చదువుతున్న ప్రైవేటు డిగ్రీ కళాశాలకు చేరుకొని కళాశాల యాజమాన్యంతో తగాదాకు దిగినట్టు తెలిసింది. దీంతో పాటు మహాలక్ష్మిని అక్కడ చదువు మాన్పించేసి శ్రీకాకుళంలోని ఓ కళాశాలలో చేర్పించారు. ఈ ఘటనతో విజయ్‌కుమార్‌కు మహాలక్ష్మికి మధ్య దూరం ఎక్కువైంది. ఈ దూరాన్ని జీర్ణించుకోలేక వీరు మానసిక క్షోభ అనుభవించారు. చివరకు ఈ నెల 24న సాయంత్రం విజయ్‌కుమార్ రాజాంలోని ఇంటి నుంచి బయలుదేరి బయటకు వెళ్లాడు. మరోవైపు మహాలక్ష్మి కూడా శుక్రవారం తెల్లవారుజాము నుంచి కనిపించలేదు. దీంతో ఒకవైపు మహాలక్ష్మి కుటుంబీకులు, మరోవైపు తమ కుమారుడు ఇంటికి రాకపోవడంతో విజయ్‌కుమార్ తల్లిదండ్రులు వెతుకులాట ప్రారంభించారు. ఈ సమయంలో ఇరు కుటుంబాలకు చెందిన సెల్ ఫోన్లకు మేము చనిపోతున్నామనే మెసేజ్‌లు ప్రేమికులు నుంచి వచ్చాయి. ఇంతలోనే పొందూరు రైల్వేస్టేషన్ సమీపంలో మహాలక్ష్మి, విజయ్‌కుమార్ ఆత్మహత్యకు పాల్పడి మృతిచెందిన సమాచారం రావడంతో ఇరు కుటుంబీకులు బోరున విలపిస్తూ సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

తునాతునకలుగా...

పొందూరు రైల్వేస్టేషన్ సమీపంలో రైలు కిందపడి మహాలక్ష్మి, విజయ్‌కుమార్ ఆత్మహత్య చేసుకున్నారు. ఒకరి పక్క ఒకరు రైల్వే పట్టాలకు అడ్డంగా పడుకొని ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలుస్తుంది. ఇరువురి శరీర భాగాలు చెల్లాచెదురయ్యాయి. వీటిని పోలీసులు ఒక చోట అమర్చారు. వీరు ఆత్మహత్యకు పాల్పడిన ఘటనను రైల్వేస్టేషన్ మాస్టర్ ద్వారా రైల్వే హెచ్‌సీ సింహాచలం తెలుసుకొని సంఘటనా స్థలానికి రావడంతో పాటు ఇరు కుటుంబీకులకు సమాచారం అందించినట్టు పేర్కొన్నారు. వీరి మృతికిగల కారణాలను తెలుసుకున్నారు. ఇరువురి తల్లిదండ్రుల వద్ద ఫిర్యాదు సేకరించి కేసు నమోదుచేశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళంలోని రిమ్స్‌కు తరలించారు.

అవమానం భరించలేకే...

ప్రేమికుల మృతికి పెద్దల తొందరపాటుతో పాటు రాజాంలోని ప్రైవేటు కళాశాల యాజమాన్యం తప్పు కూడా కనిపిస్తోందని పలువురు బాహాటంగానే విమర్శిస్తున్నారు. మహాలక్ష్మి, విజయ్‌కుమార్ ప్రేమ వివాహం తెలియడంతో మహాలక్ష్మి తల్లిదండ్రులు రమేష్, సుజాత రాజాంలోని కళాశాలకు వచ్చి వివాదం చేశారు. దీంతో కళాశాల యాజమాన్యం మహాలక్ష్మికి టీసీ ఇచ్చి పంపించేసినట్టు తెలిసింది. మరోవైపు విజయ్‌కుమార్‌ను కూడా కళాశాలకు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చినట్టు సమాచారం. అక్కడితో ఆగకుండా విజయ్‌కుమార్‌ను కళాశాల నుంచి సస్పెండ్ చేసినట్టు అతని స్నేహితులు బాహాటంగానే పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో విజయ్‌కుమార్ అవమానానికి గురైనట్టు తెలిసింది. అంతవరకు గోప్యంగా ఉండే వీరి ప్రేమ వ్యవహారం బయటపడడం, మిగతా విద్యార్థుల వద్ద అవమానకరంగా మారడంతో వీరిద్దరూ మనస్తాపానికి గురైనట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ఈ నెల 24న ఇంటి నుంచి వెళ్లిపోయిన విజయ్‌కుమార్ రాత్రి 11 గంటల సమయంలో మహాలక్ష్మి సెల్‌కు బయటకు రమ్మని మెసేజ్ పెట్టినట్టు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో బాధిత కుటుంబాలు పేర్కొన్నాయి. అనంతరం మహాలక్ష్మి విజయకుమార్‌తో కలిసి పొందూరు రైల్వేస్టేషన్‌కు చేరుకొని శుక్రవారం తెల్లవారుజామున 3.10 గంటలకు తాము చనిపోతున్నట్టు ఇరువురు తల్లిదండ్రులకు, స్నేహితులకు సెల్‌ఫోన్ ద్వారా మెసేజ్‌లు పెట్టినట్టు హెచ్‌సీ సింహాచలం తెలిపారు. ఈ మెసేజ్‌లో తమ తల్లిదండ్రులను ఎటువంటి ఇబ్బందులకు గురిచేయవద్దని కూడా పేర్కొన్నట్టు తెలిసింది. తాము కలిసి బతికేందుకు అవకాశం లేకపోవడంతోనే మరణించేందుకు సిద్ధపడినట్టు ఆ మెసేజ్‌లో పేర్కొన్నారు.

పొట్టకూటి కోసం...

ఇదిలావుండగా విజయ్‌కుమార్ సొంత ఊరు విజయనగరం జిల్లా మెరకముడిదాం మండలం బోదందలవలస గ్రామం. ఈయన తల్లిదండ్రులు ఇజ్జిపురపు లక్ష్మి, శ్రీనివాసరావు పదేళ్ల క్రితమే పొట్టకూటి కోసం రాజాం వచ్చి కొండంపేటలో నివాసం ఉంటున్నారు. శ్రీనివాసరావుకు విజయ్‌కుమార్‌తో పాటు మరో కుమారుడు ఉన్నాడు. శ్రీనివాసరావు చీపురుపల్లిలో లారీ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. విషయం తెలిసి బోరున విలపిస్తున్నారు. అలాగే పొందూరుకు చెందిన రమేష్, సుజాతకు మహాలక్ష్మితో పాటు మరో ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. మహాలక్ష్మి మృతితో వారు కూడా బోరున విలపిస్తున్నారు.

పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

కొత్తూరు: ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన కుద్దిగాం గ్రామానికి చెందిన కరిమి శ్రీనివాసరావు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ నెల 25వ తేదీన శ్రీనివాసరావు తన ఇంటి వద్ద పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు కొత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రాథమిక వైద్యం అందించారు. మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. అక్కడ వైద్యం పొందుతూ శనివారం మృతి చెందినట్టు స్థానిక హెచ్‌సీ కాంతారావు తెలిపారు. అయితే ఆర్థిక ఇబ్బందులు కారణంగా భర్త ఆత్మహత్యకు పాల్పడినట్టు భార్య కమలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెచ్‌సీ పి.సింహాచలం కేసు నమోదు చేసినట్టు చెప్పారు. శ్రీనివాసరావుకు పిల్లలు శివ, నవీన్ ఉన్నారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి


రైలు పట్టాలపై పడి ఉన్న గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

కాశీబుగ్గ: పలాస రైల్వేస్టేషన్ యార్డు 2వ నంబర్ ప్లాట్‌ఫారంపై గుర్తుతెలియని రైలు ఢీ కొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. శనివారం ఉదయం ఈ సంఘటన చోటుచేసుకుంది. మృతుని వయస్సు సుమారు 50 ఉంటుందని పలాస జీఆర్‌పీ హెడ్ కానిస్టేబుల్ కె.కోదండరావు చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలాస ప్రభుత్వాస్పత్రికి తరలించామని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో క్లీనర్ మృతి


తీవ్ర గాయాలపాలైన లారీ క్లీనర్


నుజ్జునుజ్జయిన ఎన్‌హెచ్ అంబులెన్సు

- ట్యాంకర్‌ను ఢీకొట్టిన లారీ
- సహాయక చర్యల్లో ఉన్న ఎన్‌హెచ్ అంబులెన్సును ఢీకొన్న మరో లారీ
- లారీ డ్రైవర్లు, ఎస్ఐలకు గాయాలు

కోటబొమ్మాళి: స్థానిక పోలీసు స్టేషన్ పరిధిలో పెట్రోల్ బంక్ ఎదురుగా జాతీయ రహదారిపై శుక్రవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఈ ఘటనల్లో లారీ క్లీనర్ మృతి చెందగా ఇద్దరు ఎస్ఐలు, ఒక కానిస్టేబుల్, ఇద్దరు డ్రైవర్లు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటనలకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలావున్నాయి. విజయవాడ నుంచి ఒడిశా రాష్ట్రంలోని బాలాసోర్‌కు చేపల దాణా లోడుతో వెళుతున్న లారీ ముందుగా వెళుతున్న ట్యాంకరున్ కోటబొమ్మాళిలోని పెట్రోల్ బంక్ వద్ద జాతీయ రహదారిపై ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లారీలో ఉన్న డ్రైవర్లు గోవర్ధన్ బెహరా, గన్‌ఫర్‌ప్రధాన్, క్లీనర్ పాయికర్‌మీరా(30) తీవ్రంగా గాయపడ్డారు. వీరిని ఆస్పత్రికి తరలించేందుకు స్థానిక ఎన్‌హెచ్ అంబులెన్సు ఘటనా స్థలంలో ఆపి సహాయక చర్యలు చేపడుతున్నారు. ఈ సమయంలో తమిళనాడు రాష్ట్రం మద్రాస్ నుంచి బీహార్ రాష్ట్రం పాట్నా వైపు వెళుతున్న లారీ ఎన్‌హెచ్ అంబులెన్సును ఢీకొట్టింది. ఈ సంఘటనలో కోటబొమ్మాళి ఎస్ఐ జి.నారాయణస్వామి, ఎన్‌హెచ్ ఎస్ఐ ఎస్.తాతారావు, కానిస్టేబుల్ ఎండ గోవిందరావు గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన ఎన్‌హెచ్ ఎస్సై, కానిస్టేబుల్‌ను శ్రీకాకుళంలోని రిమ్స్‌కు తరలించారు. ఎస్ఐ జి.నారాయణస్వామి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా ముందుగా జరిగిన లారీ, ట్యాంకర్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముగ్గురిని విశాఖపట్నంలోని కేజీహెచ్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో క్లీనర్ పాయికర్‌మీరా మృతిచెందాడు. ఈ ప్రమాదంపై టెక్కలి సీఐ కె.భవాని ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


సంఘటన స్థలంలో ప్రమాదానికి గురైన లారీలు

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

శ్రీకాకుళం పట్టణం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ సర్వీసుల వివరాలు

	సర్వీసు నంబరు	బస్సు బయలుదేరు సమయం		సర్వీసు నంబరు	బస్సు బయలుదేరు సమయం
విజయవాడ	3090	ఉ. 7.20 గం.లు	విజయవాడ	3055	సా. 4.45 గం.లు
విజయవాడ	3079	ఉ. 8.15 గం.లు	భద్రాచలం	3077	రా. 6.30 గం.ల
అమలాపురం	3103	ఉ. 9.00 గం.లు	ఒంగోలు	1900	రా. 7.00 గం.లకు
రాజమండ్రి	3105	ఉ. 9.45 గం.లు	విజయవాడ	2983	రా. 8.15 గం.లకు
రావులపాలెం	3085	ఉ. 10.15 గం.లు	విజయవాడ	3050	రా. 8.30 గం.లకు
రాజమండ్రి	3094	ఉ. 10.45 గం.లు	రాజమండ్రి	3098	రా. 9.15 గం.లకు
విజయవాడ	3048	ఉ. 11.45 గం.లు	అమలాపురం	3096	రా. 9.45 గం.లకు
రాజమండ్రి	3092	మ. 12.30 గం.లు	రాజమండ్రి	2808	రా.10.10 గం.లకు
హైదరాబాదు	2974	మ. 2.00 గం.లు	విజయవాడ	3088	రా.10.15 గం.లకు
విజయవాడ	3074	మ. 3.45 గం.లు	రామచంద్రాపురం	2858	రా. 1.00 గం.లకు
మనుగూరు	64352	మ. 4.00 గం.లు	విశాఖపట్టణం	నాన్‌స్టాప్	ప్రతి 10నిముషాలకు...

శ్రీకాకుళం పట్టణం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రైవేటు బస్సు సర్వీసుల వివరాలు

శ్రీకాకుళం - విజయవాడకు

- కేవీఆర్ ట్రావెల్స్ – రాత్రి 7.15 నిమిషాలకు
- శాంభవి ట్రావెల్స్ (ఏసీ) – రాత్రి 7.30 నిమిషాలకు

హైదరాబాద్‌కు

- కోమిట్ల ట్రావెల్స్ (నాన్ ఏసీ) – సాయంత్రం 4.15 నిమిషాలకు
- కోమిట్ల ట్రావెల్స్ (ఏసీ) – సాయంత్రం 5.30 నిమిషాలకు
- నవీన్ ట్రావెల్స్ (నాన్ ఏసీ) – సాయంత్రం 4.15 నిమిషాలకు
- నవీన్ ట్రావెల్స్ (ఏసీ) – సాయంత్రం 4.45 నిమిషాలకు
- ఎస్వీఆర్ ట్రావెల్స్ – సాయంత్రం 4.30 గంటలకు

ఈ బస్సులన్నీ ఆస్పత్రి జంక్షన్ నుంచి బయలుదేరతాయి.

భవిష్యం

మేషం: పనుల్లో ముందడుగు. ఆస్తిలాభం. కార్యజయం. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

వృషభం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. ఆలయ సందర్శనం. విందువినోదాలు. కుటుంబ సభ్యులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.



మిథునం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కర్కాటకం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో ఆటంకాలు. వ్యయప్రయాసలు. బంధువిరోధాలు. అనారోగ్యం. వ్యాపారాలు నిరాశ. ఉద్యోగులకు పనిభారం.

సింహం: నూతన పరిచయాలు. సంఘంలో గౌరవం. వస్తు, వస్త్రలాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

కన్య: వ్యయప్రయాసలు. బంధుమిత్రులతో వివాదాలు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

తుల: దూరపు బంధువుల కలయిక. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల నుంచి కీలక సమాచారం. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల మార్పులు.

వృశ్చికం: వ్యవహారాలలో ఆటంకాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. విందువినోదాలు. కార్యజయం. గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి.

మకరం: ఇంటర్వ్యూలు రాగలవు. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. కుటుంబసభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కుంభం: రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశ తప్పకపోవచ్చు.

మీనం: వ్యవహారాలలో అవరోధాలు. ధనవ్యయం. బంధువులతో తగాదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. ఉద్యోగులకు కొద్దిపాటి చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల వివరాలు



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

- ఉచిత గదులు –ఖాళీ లేవు
- రూ.50 గదులు –ఖాళీ లేవు
- రూ.100 గదులు–ఖాళీ లేవు
- రూ.500 గదులు–ఖాళీ లేవు

సేవలు

- సహస్రదీపాలంకరణ సేవ– ఖాళీ లేవు
- వసంతోత్సవం–ఖాళీ లేవు
- ఆర్జిత బ్రహ్మోత్సవం– ఖాళీ లేవు

ఆదిత్యుని సమాచారం



- అరసవల్లి శ్రీసూర్య నారాయణస్వామికి ఆదివారం తెల్లవారు జామున 4 గంటలకు సుప్రభాతసేవ. అనంతరం ఉషఃకాలార్చన మంత్రపుష్పం, బాలభోగం, నిత్యపూజలు, స్వామివారికి విశేష పుష్పలంకరణ. ● 6 గంటల నుంచి భక్తులకు సర్వదర్మనం, నిత్యప్రసాదం పంపిణీ. ● మధ్యాహ్నం 12.30 గంటల వరకు ప్రత్యేక దర్మనం. ● 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సూర్య నమస్కారాల సేవ. ● స్వామివారి పంచాయతన దేవతలకు విశేష అర్చనలు, సేవలు. ● మధ్యాహ్నం 12 గంటలకు నిత్యాన్నదానం. ● 12.30 గంటలకు మహారాజభోగం. ● నవగ్రహ మండపంలో సూర్యునికి ప్రత్యేక పూజలు, స్వామివారి సనాతన దేవతలను విశేష అర్చనలు. ● 2 గంటల నుంచి ప్రదక్షిణలకు అనుమతి. ● సాయంత్రం 6 గంటలకు మంగళహారతి. ● రాత్రి 7గంటలకు ఏకాంత సేవ. ● 8 గంటలకు పవళింపుసేవ.● ఆదివారం ఆర్జిత సేవలు ఉండవు.

శ్రీముఖలింగం పూజలు



● శ్రీముఖలింగేశ్వరునికి ఆదివారం ఉదయం ఐదు గంటలకు సుప్రభాతసేవ, అనంతరం లోక కల్యాణార్థం ఆలయ ధర్మకర్త పర్లాఖిముండి రాజావారి పేరిట ఏకవారాభిషేకం. ప్రత్యేక పూజలు ● 12:30 గంటలకు రాజావారి అన్నభోగం. ● ఒంటి గంట నుంచి రెండు వరకూ కవాటు బంధనం ● 2 గంటల నుంచి సర్వదర్శనాలు ● సాయంత్రం 5:30 గంటలకు పూజలు, నీరాజనం, మంత్రపుష్పం ● అనంతరం స్వామివారికి క్షీరాన్న భోగం. ●రాత్రి 8 గంటలుకు పవళింపు సేవ.

సింహాచలం



● ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ, 5 గంటలకు ఆరాధన ● ఉదయం 7 నుంచి దర్శనాలు ప్రారంభం ● ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం (దర్శనాలు నిలుపుదల) ● మధ్యాహ్నం 12.15 నుంచి 2.30 వరకు దర్శనాలు ● మధ్యాహ్నం 2.30 నుంచి 3 వరకు విరామం● మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7 వరకు దర్శనాలు ● రాత్రి 7 నుంచి 8.30 వరకు ఆరాధన ● రాత్రి 8.30 నుంచి 9 వరకు దర్శనాలు

గమనిక : రోజూ ఉదయం సుప్రభాత సేవలో పాల్గొనే భక్తులు రూ.100 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. ఉదయం, రాత్రి జరిగే ఆరాధన సేవల్లో పాల్గొనే భక్తులు రూ.200 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. అంతరాల యంలో అష్టోత్తర పూజలో రూ.200 టికెట్ (కపుల్) తీసుకుని పాల్గొనవచ్చు. ప్రతి గురువారం జరిగే స్వర్ణపుష్పార్చ నకు భక్తులు రూ. 1,116 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు.

శ్రీకూర్మం...



- శ్రీకూర్మనాథాలయంలో ఆదివారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రాబోధిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వదర్శనం ● మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం
- రాత్రి 7 గంటలకు నిత్యతిరువారాధన, మంగళాశాసనం
- రాత్రి 8 గంటలకు పవళింపుసేవ

బులియన్

విశాఖపట్నం	
బంగారం(24సి. 10గ్రా.)	29,720-00
బంగారం(22సి. 10గ్రా.)	27,780-00
వెండి (కిలో)	40,000-00

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100 గుడ్లు)

విశాఖపట్నం	రూ. 362.00
విజయనగరం	రూ. 366.00
శ్రీకాకుళం	రూ. 366.00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
₹ 90	₹135	₹ 155

శ్రీకాకుళం వాతావరణం

గరిష్టం	కనిష్టం
33.9°	26.6°

నేడు : ఉదయం వేడిగా ఉంటుంది. మోస్తరు వర్షం పడుతుంది. గాలులు వీస్తాయి. సాయంత్రం నిర్మలంగా ఉంటుంది. గరిష్టం 31డి. కనిష్టం: 26డి.

రేపు : ఉదయం అనుకూలంగా ఉండవచ్చు. వర్షం పడవచ్చు. తేలికపాటి గాలులు వీయవచ్చు. సాయంత్రం నిర్మలం కావచ్చు. గరిష్టం: 31డి. కనిష్టం: 24డి.

మంగళవారం: ఉదయం కొద్దిగా వేడిగా ఉండవచ్చు. వర్షం పడవచ్చు. గాలులు వీయవచ్చు. సాయంత్రం నిర్మలంగా ఉండవచ్చు. గరిష్టం : 31డి. కనిష్టం : 24డి.

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్


ఉ.06.30	సత్యవాక్యం
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	కాకినాడ ఎలక్షన్
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	కాకినాడ ఎలక్షన్
ఉ.11.30	కాకినాడ ఎలక్షన్
మ.02.30	కెరీర్ ప్లస్
సా.04.30	కాకినాడ ఎలక్షన్
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	జనపథం
సా.06.30	పండగ వేళ
రా.07.30	స్టార్ స్టార్
రా.08.00	మనసులో మాట
రా.09.00	న్యూస్ 360
రా.10.30	సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్

ఉ.09.30 రొమాన్స్
మ.12.00 కొండవీటి దొంగ
మ.03.00 సత్యమేవ జయతే
సా.06.00 ఏవండీ ఆవిడ వచ్చింది
రా.09.00 సందడి



మూవీస్ నౌ

ఉ.08.00 రిచ్చీ రిచ్
ఉ.10.00 డెత్ రేస్
మ.02.55 యాంట్-మ్యాన్
సా.09.00 క్యాసినో రాయల్
రా.11.55 క్లిఫ్‌హ్యాంగర్



హెచ్‌బీవో

ఉ.07.34 పాన్
ఉ.09.21 కుంగ్‌ఫు పాండా 2
మ.01.00 ద కంజ్యూరింగ్ 2
సా.05.08 సూసైడ్ స్క్వాడ్
రా.11.00 10,000 బి.సి.




స్టార్ మూవీస్

ఉ.06.01 టెర్మినేటర్ సాల్వేషన్
ఉ.10.18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్
మ.02.57 ఫెంటాస్టిక్ ఫోర్
రా.07.02 అనకొండ 3
రా.09.00 టైటానిక్



మా మూవీస్

ఉ.07.00 ఓం
ఉ.09.30 సత్యం
మ.03.00 అందాల రాక్షసి
సా.05.00 ఈగ
రా.10.30 మహేశ్



జీ సినిమా

ఉ.07.21 జర్నీ బాంబే టు గోవా
ఉ.10.35 హ్యాపీ న్యూ ఇయర్
మ.02.31 వివాహ్
సా.06.04 ధమాల్
రా.09.00 ఫిర్ హెరా ఫెరీ

మహిళా చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శ్యామలాదేవి

గార : గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యులైన మహిళలు అధికంగా ఉన్నారని, వారికి మహిళా చట్టాలపై అవగాహన కలిగేలా అధికారులు చొరవ చూపాలని సీనియర్ సివిల్ న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో వెలుగు, ఐసీడీఎస్ సిబ్బందికి మహిళా చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించే మహిళా అధికారులు, సిబ్బంది చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మహిళలకు న్యాయం అవసరమైనట్టు గుర్తిస్తే ఉచితంగా సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ముఖ్యంగా బాల్య వివాహ చట్టం, గృహ వేధింపులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. చిన్నారులను పెంచకుండా వదిలేసిన వారిపై కూడా కఠిన చర్యలు తప్పవని, ఈ మేరకు ప్రజలకు చట్టాలను వివరించాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ పక్కి కాంతారావు, తహసీల్దార్ ఆర్నేపల్లి సింహాచలం, ఎస్ఐ బలివాడ గణేష్, వెలుగు ఏపీఎం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సెల్ఫీ గణేశా...



మట్టి వినాయకుడిని పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. మట్టి గణపతికి జేజేలు పలుకుదాం. మరి మీరూ మట్టిగణపతినే పూజిస్తున్నారా.. మీ వీధిలోగానీ... మీ ఇంట్లోగానీ మట్టి విగ్రహంతో సెల్ఫీతీసి 77299 42992 నంబర్‌కు వాట్సాప్‌లో పంపండి. మంచిగా ఉన్నవాటిని సాక్షి ప్రచురిస్తుంది. మీ చిరునామా... ఫోన్ నంబర్ మరచిపోకండేం...

మట్టి మేలు తలపెట్టవోయ్



సాయికృష్ణ, ఇలిసిపురం

అజ్మీర్ దర్గాకు చాదర్ సమర్పణ



చాదర్‌ను తీసుకువెళుతున్న మహిబుల్లా ఖాన్ దంపతులు

శ్రీకాకుళం సిటీ: జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి ఆకాంక్షించారు. జిల్లా అభివృద్ధి పథంలో ముందుండాలని కోరుతూ రాజస్థాన్‌లోని ప్రఖ్యాత అజ్మీర్‌లో ఉన్న హజరత్ ఖ్వాజామొయినుద్దీన్ చిష్టి రహ్మాతుల్లా అలై దర్గాకు కలెక్టర్ ధనుంజయరెడ్డి శనివారం చాదర్‌ను పంపించారు. దీనిని కలెక్టర్ తరపున ప్రధానమంత్రి 15 సూత్రాల పథకం ప్రతినిధి మహిబుల్లా ఖాన్ దంపతులు ఆజ్మీర్ దర్గాకు తీసుకువెళ్లారు. అక్కడ ప్రార్థనలు చేసి చాదర్‌ను సమర్పించారు.

చిరస్మరణీయుడు కామేశ్వరరావు

శ్రీకాకుళం అర్బన్: పాత్రికేయ వృత్తిలో సుదీర్ఘకాలం విలువలతో పనిచేసిన వ్యక్తి మేడేపల్లి వెంకట కామేశ్వరరావు అని మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ అన్నారు. జర్నలిస్టు సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నగరంలోని ఎన్‌జీఓ హోంలో శనివారం సీనియర్ పాత్రికేయుడు కామేశ్వరరావు సంస్మరణ సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కొంక్యాన వేణుగోపాల్, ఎన్‌జీఓ అసోసియేషన్ రాష్ట్ర సహాధ్యక్షుడు చౌదరి పురుషోత్తంనాయుడు, సెట్‌శ్రీ రిటైర్డ్ సీఈఓ సురంగి మోహనరావు, చైతన్య విద్యాసంస్థ అధినేత డాక్టర్ జామి భీమశంకర్, ఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు హనుమంతు సాయిరాం, మీడియా జేఏసీ కన్వీనర్ ఎస్.జోగినాయుడు, బీజేపీ నేత రవీంద్రబాబు, ఇంటాక్ కార్యదర్శి కేవీజే రాధాప్రసాద్, ఏఐసీసీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గంజి ఎజ్రా పాల్గొన్నారు.

పరిమళించిన మానవత్వం

- తోటి కార్మికునికి ఆర్థిక సాయం అందించిన రిమ్స్ కార్మికులు



శంకరరావు కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న కార్మికులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: అనారోగ్యం బారిన పడిన తోటి కార్మికునికి ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు రిమ్స్ కార్మికులు. ఆస్పత్రిలో పారిశుద్ధ్య కార్మికునిగా పనిచేస్తున్న చల్లా శంకరరావు అనారోగ్యం బారిన పడి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో తోటి కార్మికులంతా కలిసి రూ.20 వేలు సేకరించారు. శనివారం రిమ్స్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ తరపున ఈ విరాళాన్ని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు చేతులమీదుగా శంకరరావు తల్లిదండ్రులు చల్లా ఆదిలక్ష్మి, తవుడుకు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు డి.గణేష్, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎ.శ్యామల, డి.సింహాచలం, బి.శ్రీనివాసరావు, ఎస్.రాజేంద్ర, కె.భాస్కరరావు, కె.విజయ, ఎ.అరుణ, డి.భారతి, నీలవేణి, ఎస్.శ్రీనివాసరావు, అప్పన్న, భీమశంకరం, యర్రన్న, డి.జయప్రద పాల్గొన్నారు.



కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల తరఫున ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి శాంతి తదితరులు.

కల్యాణ వెంకన్నకు నవనీత హారతులు



శ్రీవారికి నవనీత హారతులు ఇస్తున్న అర్చకులు

శ్రీకాకుళం సిటీ: కలెక్టర్ బంగ్లా సమీపంలోని కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారికి శనివారం నవనీత హారతులు ఇచ్చారు. నగరంలో భజన బృందం ఆధ్వర్యంలో నగర సంకీర్తనలు, కల్యాణ వేంకటేశ్వర మహిళా సేవాదళ్ ఆధ్వర్యంలో సామూహిక శ్రీవిష్ణు సహస్ర నామపారాయణం ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు ఎల్.నందికేశ్వరరావు, ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు నల్ల అప్పారావు, బెహరా నాగేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు.

రాష్ట్ర గ్రంథాలయ పరిషత్‌కు చైర్మన్‌ను నియమించాలి

శ్రీకాకుళం సిటీ: రాష్ట్ర గ్రంథాయ పరిషత్‌కు తక్షణమే చైర్మన్ నియమించాలని ఏపీ రచయితల సంఘం జిల్లా కార్యదర్శి ఈ వేమన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. చైర్మన్ లేక ఆరేళ్లుగా రచయితల నుంచి పుస్తకాల కొనుగోలు చేసే ప్రక్రియ నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

నేడు సమాచార హక్కు చట్టం సదస్సు

శ్రీకాకుళం న్యూకాలనీ: సమాచార హక్కుచట్టంపై ఆదివారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు జె.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎస్.గోవిందరావులు తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మహిళా కళాశాల సమీపంలోని విద్యాధరి బీఈడీ కళాశాలలో ఉదయం 9 గంటలకు సదస్సు ప్రారంభంకానుందని పేర్కొన్నారు.

విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

శ్రీకాకుళం అర్బన్: కంటివ్యాధులపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఆప్తాలమిక్ అధికారి ఎంఆర్‌కే దాస్ అన్నారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని టీపీఎంహెచ్ స్కూల్‌లో శనివారం విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎం.చంద్రశేఖరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

7.28 లక్షల పశువులకు టీకాలు

- మూరుమూల గ్రామాలకు మొబైల్ వాహనాల ద్వారా పశువైద్యసేవలు
- పశుసంవర్ధక శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు

లావేరు:

జిల్లాలో 7లక్షలా 28వేల పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పశుసంవర్ధక శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మెట్ట వెంకటేశ్వరరావు తెలిపారు. లావేరు మండల పశువైద్య కేంద్రాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. మండలంలో చేపడుతున్న టీకాల ప్రక్రియపై మండల పశువైద్యాధికారి లావణ్యను అడిగి తెలుసుకున్నారు. గాలికుంటు వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలని ఆదేశించారు. పలు రికార్డులను కూడా తనిఖీ చేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ నెల 26 నుంచి సెప్టెంబర్ 25 వరకూ జిల్లాలోని అన్ని గ్రామాల్లోనూ పశువులకు టీకాలు వేసే కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ప్రతి ఆరునెలలకు ఒకసారి టీకాలు వేయనున్నట్లు తెలిపారు.

పక్కా భవనాల నిర్మాణానికి రూ.5.55 కోట్లు అవసరమని ప్రతిపాదన



లావేరు మండల పశువైద్యకేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న పశు సంవర్ధకశాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు

జిల్లాలోని మూడు వెటర్నరీ ఆస్పత్రులకు, 12 వెటర్నరీ డిస్పెన్సరీలకు, 5 గ్రామీణ పశువైద్యశాలలకు నూతన భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు పశుసంవర్ధక శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు. పక్కా భవనాల నిర్మాణానికి రూ.5.55కోట్లు అంచనాతో ప్రతిపాదనలు పంపించామని ఆయన చెప్పారు. వెటర్నరీ ఆస్పత్రుల భవనాలకు రూ.35 లక్షలు, వెటర్నరీ డిస్పెన్సరీలకు రూ.30లక్షలు, గ్రామీణ పశువైద్యశాలల భవనాలకు రూ.18 లక్షల చొప్పున మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు.

మూరుమూల గ్రామాల పశువులకు మొబైల్ వైద్యసేవలు

జిల్లాలో మారుమూల గ్రామాల్లోని పశువులకు మొబైల్ వాహనాల ద్వారా వైద్యసేవలు అందిస్తామని ఆయన వెల్లడించారు. టెక్కలి, శ్రీకాకుళం డివిజన్లకు రెండు మొబైల్ వాహనాలు కేటాయించామన్నారు. వీటి ద్వారా వారానికి ఆరు రోజుల పాటు, రోజుకు 3 గ్రామాల్లో పశువైద్యసేవలు అందిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 75 శాతం రాయితీపై పశువుల దాణా సరపరా చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 15 పశువైద్యాధికారుల పోస్టులతో పాటు 102 అటెండర్లు, 48 వెటర్నరీ పారా మెడికల్ సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. వెలుగు శాఖ, పశుసంవర్ధక శాఖల సంయుక్త సహకారంతో ఇంతవరకూ జిల్లాలో 1120 ఎకరాల్లో ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ దనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వంశధారలో 15 వేల క్యూసెక్కుల నీరు



గొట్టా బ్యారేజీ వద్ద దిగువకు విడిచి పెట్టిన నీరు

హిరమండలం: వంశధార గొట్టా బ్యారేజీ వద్ద ఇటీవల కురుస్తున్న వర్షాలకు 15 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోందని డీఈ ప్రభాకరరావు తెలిపారు. కుడి ప్రధాన కాలువ ద్వారా 508, ఎడమ కాలువ ద్వారా 1292 క్యూసెక్కుల మిగులు నీటిని 22 గేట్ల ద్వారా బయటకు విడిచి పెడుతున్నామని తెలిపారు. ఈ నీరరంతా మహేంద్రతనయ ఇతర చెరువుల నుంచి వచ్చిందని తెలిపారు.

రెండు రోజుల్లో 8 ఆవుల మృతి

రణస్థలం: మండలంలోని చిల్లపేట రాజాంలో కుక్కకాటుకు గురై రేబీస్ వ్యాధి సోకడం వల్ల రెండు రోజుల వ్యవధిలో 8 ఆవులు మృతి చెందినట్లు పశువైద్యశాఖ డీడీ ఎం దామోదర్‌రావు తెలిపారు. చిల్లపేట రాజాంలో చనిపోయిన ఆవులను ఆయన శనివారం పరిశీలించారు. మరో రెండు ఆవులు పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యం అందిస్తున్నామని ఆయన తెలిపారు. కుక్క ఎప్పుడు కరిచిందో తెలియకపోవడం వల్లే పరిస్థితి విషమించిందని తెలిపారు. గ్రామంలో మొత్తం 260కి పైగా దూడలు, ఆవులు ఉన్నాయన్నారు. పశువుల మరణాలపై మరింత పరిశీలించడానికి రక్తనమూనాలు, పేడ, సీరం సేకరించి వ్యాధినిర్ధారణ కోసం శ్రీకాకుళం పంపించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ ఉప సంచాలకులు జయరాజ్, శస్త్రచికిత్స ఆధికారి హిమజ, వైద్యులు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



పశువులను పరిశీలిస్తున్న వైద్యులు

నిర్వాసితులపై కేసులు ఎత్తు వేయాలి

- జిల్లా న్యాయవాదుల సంఘం డిమాండ్

హిరమండలం: వంశధార నిర్వాసితులపై ప్రభుత్వం పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని జిల్లా న్యాయవాదుల సంఘం సభ్యులు మామిడి క్రాంతి, బొడ్డేపల్లి మోహన్‌రావు తదితరులు డిమాండ్ చేశారు. శనివారం నిర్వాసిత గ్రామాల్లో పర్యటించేందుకు వెళ్లగా పోలీసులు అడ్డుకోవడంతో వాగ్వాదం చోటు చేసుకుంది. నిర్వాసిత గ్రామాల్లో సమస్యలను, ఇటీవల జరిగిన సంఘటనలను తెలుసుకునేందుకు 10మంది న్యాయవాదులు పాడలి తులగాం, దుగ్గుపురం గ్రామాల్లో పర్యటించేందుకు బయలుదేరారు. అయితే పాతపట్నం సీఐ వారిని అడ్డుకున్నారు. నిర్వాసిత గ్రామాలకు వెళ్లడానికి వీలులేదని, ఆయా గ్రామాల్లో 144 సెక్షన్ , 30యాక్ట్ అమల్లో ఉన్నందున వెళ్లకూడదని న్యాయవాదులను సీఐ అడ్డుకున్నారు. న్యాయవాదులు మాట్లాడుతూ 'తామంతా తులగాం పాడలి రహదారి వద్దకు చేరుకున్నాం. భారీ స్థాయిలో పోలీసులు అక్కడకు చేరుకుని మమ్మల్ని అడ్డగించారు. ఉన్నతాధికారుల అనుమతి తీసుకోవాలని లేదంటే ఆయా గ్రామాలకు వెళ్లనిచ్చేది లేదంటూ వెనక్కి పంపివేశారు.' అని తెలిపారు. న్యాయవాదులంతా పోలీస్‌స్టేషన్‌లో ఉన్న డీఎస్పీ సుబ్రహ్మణ్యంను కలుసుకుని తాము నిర్వాసిత గ్రామాల్లోకి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. అయినప్పటికీ ఆయన తిరస్కరించడంతో నినాదాలు చేస్తూ బయటకు వచ్చేశారు. అనంతరం న్యాయవాదులు విలేకరులతో మాట్లాడుతూ వంశధార నిర్వాసితులకు ఇచ్చే భూసేకరణ చట్టం రద్దయింది కాబట్టి 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం న్యాయవాదులనే గ్రామాల్లోకి వెళ్లనీయకుండా పోలీసులతో అడ్డుకుంటే, ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్వాసితుల న్యాయమైన కోర్కెలు తీర్చాల్సింది పోయి వారిపై తప్పుడు కేసులు బనాయించడం అన్యాయమని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసుల తీరుకు నిరసనగా జిల్లా న్యాయవాదుల సంఘం పోరాటం సాగిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయవాదులు, దుంపల రమనారావు, ఎం.అప్పారావు, డొంకాన ఈశ్వరరావు, ఎ.వెంకటేశ్వరరావు, కె నారాయణరావు, కేజే సింగ్, బెవర అప్పలనాయుడు పాల్గొన్నారు.



న్యాయవాదులతో పోలీసుల వాగ్వాదం

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా

● ఎస్పీ త్రివిక్రమవర్మ


ఎస్పీ చేతుల మీదుగా రివార్డు అందుకుంటున్న హెచ్‌సీ కృష్ణ

శ్రీకాకుళం సిటీ:

జిల్లాలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా విధిస్తామని ఎస్పీ సీఎం త్రివిక్రమ వర్మ తెలిపారు. ఈ నిబంధనలు శనివారం నుంచే అమలులోకి వస్తాయని వెల్లడించారు. నగరంలో జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందుకు డాటా ఎవాల్వ్ అనే సాఫ్ట్‌వేర్ సంస్థ సహకరిస్తుందన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఎవరు ఉల్లంఘించినా రవాణా చట్టం ప్రకారం నిర్దేశిత సెక్షన్ల మేరకు జరిమానా విధిస్తామని చెప్పారు. రాంగ్ పార్కింగ్, రాంగ్ రూట్ తదితర ఏ నిబంధనలు ఉల్లంఘించినా ఈ పరిధిలోకి వస్తుందని పేర్కొన్నారు. గత రెండు నెలలుగా జరిమానా విధించకుండా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ వస్తున్నామన్నారు. ఇకపై జరిమానా విధిస్తామని తెలిపారు. ప్రమాదాల నివారణకు, ట్రాఫిక్ నియంత్రణకు ఇది తోడ్పడుతుందని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి ఆన్‌లైన్‌లో జరిమానా బిల్లును ఫోన్‌కు పంపిస్తామన్నారు. సంబంధిత వ్యక్తికి కూడా ఎస్ ఎంఎస్ వెలుతుందన్నారు. మీసేవా కేంద్రంలో రుసుము చెల్లించాలని పేర్కొన్నారు. 15 రోజుల్లో చెల్లించాలని, అప్పటికీ చెల్లించకపోతే వారికి నోటీసులు జారీ చేస్తామన్నారు. అప్పటికీ వాహనదారులు స్పందించకపోతే వాహనాన్ని సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.

కమ్యూనిటీ పోలీసింగ్

కమ్యూనిటీ పోలీసింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ చెప్పారు. ఆసక్తి గల యువత డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.శ్రీకాకుళంపోలీస్.ఇన్ అనే వెబ్‌సైట్ ద్వారా అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఆసక్తి కలిగిన వారితో ఇటీవల సమావేశం నిర్వహించగా, సుమారు 1000 మంది విద్యార్థులు హాజరయ్యారని చెప్పారు. ఇంటర్మీడియెట్, ఆపై విద్యను అభ్యసిస్తున్న వారిని ఇందులో భాగస్వామ్యం చేస్తున్నట్టు తెలిపారు. హాజరైన వారిలో 550 మంది విద్యార్థులు తమ దరఖాస్తులను సమర్పించారని చెప్పారు.

దొంగతనాలకు పాల్పడుతున్న మైనర్‌ను జువైనల్ హోంకు తరలింపు

అంబేడ్కర్ జంక్షన్ సమీపంలో ఇండియన్ బ్యాంకు ఏటీఎంలో, రామలక్ష్మణ జంక్షన్ సమీపంలోని ఎస్‌బీఐ ఏటీఎంలో దొంగతనానికి పాల్పడిన మైనర్‌ను పట్టుకున్నామని ఎస్పీ చెప్పారు. ఈ నెల 22వ తేదీన రాత్రి 1 గంట నుంచి 1.30 సమయంలో మైనర్ అయిన బాలుడు ఈ దొంగతనానికి పాల్పడ్డాడని. అతడిని నైట్ పెట్రోల్ పోలీసులు పట్టుకున్నారని తెలిపారు. అనుమానాస్పద స్థితిలో ఉన్న ఆ బాలుడిని పట్టుకుని విచారించగా వాస్తవాలు వెల్లడించాడని చెప్పారు. గస్తీ టీమ్‌లోని కేవీఆర్ కృష్ణ, సీహెచ్ మల్లేశ్వరరావుకు బహుమానాలను అందించి సత్కరించారు. డేటా ఇవాల్వ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ చింతా అనిల్‌కుమార్ మాట్లాడుతూ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ డేటాతో సాఫ్ట్‌వేర్‌ను అనుసంధానిస్తామని చెప్పారు. బండి నంబరు స్కాన్ చేసిన వెంటనే మొత్తం వివరాలు అందుబాటులోకి వస్తుందన్నారు. సీ బుక్ వివరాలు కూడా వస్తాయని పేర్కొన్నారు. సిగ్నల్ జంప్, ఇన్సూరెన్స్ వంటి అంశాలు సైతం ఇందులో నమోదవుతుందని చెప్పారు. ఈ సమావేశంలో డీఎస్పీలు కె.భార్గవరావునాయుడు, సీహెచ్ పెంటారావు, కృష్ణమూర్తినాయుడు, ఎస్ఐ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఫోర్జరీ సంతకాలతో 9 ఎకరాలు కబ్జా

● పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధిత మహిళ

వీరఘట్టం: మండలంలోని హుస్సేనుపురం పంచాయతీ పరిధిలో కొంచ గ్రామంలో సర్వే నంబరు 53/1లో ఉన్న తన 9.18 ఎకరాల జిరాయితీ మెట్టు భూమిని రాజాం మండలం గడ్డిముడిదాంకు చెందిన ముడిదాన ఆదినారాయణ అనే వ్యక్తి ఫోర్జరీ సంతకాలతో కాజేశాడంటూ గుమ్మడపు జ్యోతి ఆరోపించారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని స్థానిక ఎస్ఐ బి.రామారావు శనివారం తెలిపారు. ఈ ఫిర్యాదు పోలీస్ ఉన్నతాధికారుల నుంచి వచ్చిందన్నారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖపట్నానికి చెందిన రాళ్ళపల్లి రాజేశ్వరి వద్ద నుంచి కొంచ గ్రామంలో సర్వే నంబరు 53/1లో ఉన్న 9.18 ఎకరాల భూమిని 2005 జూన్ 6వ తేదీన జ్యోతి కొనుగోలు చేసింది. తర్వాత ఆ భూమికి గడిముడిదాంకు చెందిన ఆదినారాయణ అనే వ్యక్తిని కాపలాదారుగా ఉంచారు. అయితే జ్యోతి కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌లో ఉండడంతో జ్యోతి ఫొటోతో తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి ఈ భూమిని తన పేరిట జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఏజెంట్‌గా ఆదినారాయణ మార్చుకున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆదినారాయణ తన పేరున మార్చుకున్న ఈ భూమిని 2014 సెప్టెంబర్ 2న పశ్చిమ గోదావరి జిల్లా, ద్వారకాతిరుమల మండలం, తిమ్మాపురం గ్రామానికి చెందిన కూచింపూడి శ్రీనువాసరావుకు విక్రయించాడు. ఈ విషయం తెలుసుకున్న జ్యోతి పోలీసులను ఆశ్రయించినట్టు ఎస్సై బి.రామారావు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

సాక్షి విలేకరికి బెదిరింపులు

● ఫోన్‌లో బెదిరించిన వంగర మండల టీడీపీ అధ్యక్షుడు

వంగర: 'సాక్షి' దినపత్రిక వంగర విలేకరి తూములు మహేశ్వరరావుకు టీడీపీ మండల అధ్యక్షుడు బెజ్జిపురం త్రినాథ నాయుడు బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ నెల 25వ తేదీన ఉదయం 7.28 గంటలకు సెల్: 7036554553 నంబరుతో ఫోన్‌లో బెదిరించారు. కొత్తమరువాడ అంగన్‌వాడీ కేంద్రంలో అవకతవకలపై 'అవినీతికి పరాకాష్ట' అనే శీర్షికతో ఈ నెల 24న 'సాక్షి'లో కథనం ప్రచురితమయింది. ఈ అంశంపై 'సాక్షి' వంగర విలేకరిపై టీడీపీ మండల అధ్యక్షుడు చిందులు తొక్కారు. కొత్తమరువాడ అంగన్‌వాడీ కేంద్రంలో పనిచేస్తుంది మా తెలుగుదేశం పార్టీకి చెందిన అంగన్‌వాడీ కార్యకర్త అని, అక్కడ అవకతవకలపై 'సాక్షి'లో రాయడం ఏమిటని, నీవే జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరక్టర్‌ను దర్యాప్తునకు పిలిచావని విలేకరిపై ఫోన్‌లో నిప్పులు చెరిగారు. జరిగితే అవకతవకలు జరుగుతాయని, రాయడానికి నీవు ఎవరివని, ఎంపీపీ ప్రతినిధి యలకల దుర్గాప్రసాదరావు, నేను(బెజ్జిపురం త్రినాథనాయుడు) నిన్ను మండల పరిషత్‌కు రమ్మని పిలిస్తే ఎందుకు రాలేదని బెదిరింపునకు పాల్పడ్డారు. నీ సంగతి తేలుస్తానని, నీవు ఏమి చేసుకుంటావో చూస్తానని, నీకు ఏమి చేయాలో నాకు బాగా తెలుసునని బెదిరించారు. ఈ విషయాన్ని వంగర ఎస్సై కోట వెంకటేష్‌కు 'సాక్షి' విలేకరి ఫోన్‌లో వివరించారు. ఈ నెల 22న టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి బలిజిరెడ్డి శ్రీనివాసరావు కూడా బెదిరింపులకు పాల్పడ్డారని వివరించారు.

జరిగిన అవినీతిపై రాస్తే ఎందుకంత దురుసుతనం

కొత్తమరువాడ అంగన్‌వాడీ కేంద్రం-2లో జరిగిన అవినీతిపై 'సాక్షి'లో కథనం రాస్తే టీడీపీ నేతలకు ఎందుకంత దురుసుతనం అని కొత్తమరువాడ యువత ధ్వజమెత్తారు. మా గ్రామంలో అంగన్‌వాడీ కార్యకర్త అవకతవకలపై పార్టీలకు అతీతంగా 'సాక్షి'కి ఫిర్యాదు చేశామని, వాస్తవాలు గమనించి 'సాక్షి'లో ప్రచురించారని పేర్కొన్నారు. ఈ విషయంపై జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ లీలావతి కూడా కేంద్రంలో అవినీతి జరిగిందని ఒప్పుకున్నారని, రెండు రోజులు పాటు గ్రామంలో సూపర్‌వైజర్ పి.రత్నం ఆధ్వర్యంలో పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు ఇంటింటా సర్వే చేపట్టారన్నారు. 'సాక్షి'లో వచ్చిన కథనం వాస్తవమని వెల్లడించారు. ఇంత జరిగితే 'సాక్షి' విలేకరిపై టీడీపీ నేతలు బెదిరింపులకు పాల్పడడం తగదని యువకులు వెల్లడించారు.

మధ్యవర్తులపై కేసులు నమోదు


మాట్లాడుతున్న డీఎస్పీ సుబ్రహ్మణ్యం

హిరమండలం: వంశధార నిర్వాసిత గ్రామాల్లోని నిర్వాసితులకు, అధికారులకు మధ్యవర్తులుగా వ్యవహరించిన సుమారు 10 మందిపై కేసులు నమోదు చేసినట్టు డీఎస్పీ సుబ్రహ్మణ్యం తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో విలేకరుల సమావేశం శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వంశధార నిర్వాసిత గ్రామాల్లో 10 మంది మధ్యవర్తులుగా వ్యవహరించి నిర్వాసితుల యూత్ ప్యాకేజీ, ఇతర చెల్లింపుల్లో చేతివాటం చూపించారన్నారు. ఈ విధంగా చేసిన పి.రాంప్రసాద్, సురేష్, గిరి, శాంతారావు, శ్రీను, భాస్కరరావు, పోలినాయుడు, సింహాచలం, అప్పన్న, ప్రకాశరావుపై ఫిర్యాదులు వచ్చాయని, దీంతో వారిపై కేసులు నమోదు చేశామన్నారు. దర్యాప్తు అనంతరం వారిని అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. ఇంకా ఎవరైన నిర్వాసితులకు అన్యాయం జరిగితే పూర్తి వివరాలతో తమకు ఫిర్యాదు చేయాలని కోరారు. నిర్వాసితులు ఎవరికైనా సమస్యలుంటే ప్రతి శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్సు సెల్‌లో ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవాలన్నారు. అంతే గాని ఆందోళనకు దిగి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని కోరారు. ఆయనతో పాటు సీఐలు ప్రకాష్, తాతారావు, ఎస్ఐ వెంకటేశ్వరరావు ఉన్నారు.

వినాయక చవితి రోజున విషాదం

● విద్యుదాఘాతానికి గురై రైతు మృతి


సంఘటనా స్థలంలో విగత జీవిగా పడివున్న తున్న బిజో

ఇచ్ఛాపురం రూరల్: వినాయక చవితి రోజు న ఆ ఇంట విషాదం నెలకొంది. ఉదయమంతా గణనాథుని ఉత్సవంలో పాల్గొన్న ఆ రైతు అప్పుడే పొలానికి వెళ్లి విగత జీవిగా మారాడు. బిర్లంగి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇచ్ఛాపురం మండలం బిర్లంగి గ్రామానికి చెందిన రైతు తున్న బిజో శుక్రవారం సాయంత్రం వరి పైరుకు ఎరువు జల్లేందుకు పొలానికి వెళ్లాడు. పొలంలో ఉండే విద్యుత్ వైరు కిందకు వేలాడుతుండటంతో పైకి చూడకుండా నేరుగా వైరు కింద నుంచి వెళ్లడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్యతో పాటు ముగ్గురు ఆడపిల్లలు, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. తున్న అన్నయ్య కృష్ణ బిజో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవపంచనామా నిర్వహించినట్టు స్థానిక ఎస్సై ఎం.చిన్నంనాయుడు తెలిపారు.

వ్యక్తి అరెస్టు

హిరమండలం: వంశధార నిర్వాసిత గ్రామాల్లో ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ కరపత్రాలు పంపిణీ చేస్తున్న దుగ్గుపురానికి చెందిన ఎన్.ఢిల్లేశ్వరరావును శనివారం అరెస్టు చేసినట్టు ఏఎస్ఐ అప్పలరెడ్డి తెలిపారు. ఈయన వద్ద నిర్వాసితులకు రెచ్చగొట్టే విధంగా కరపత్రాలు ఉన్నాయని, వాటిని గ్రామాల్లో నిర్వాసితులకు పంపిణీ చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని చెప్పారు. దీంతో అతడిని అదుపులోకి తీసుకున్నామన్నారు.

'అనంత'లో కార్మికుడి బలవన్మరణం

- కర్నాటకలోని స్టీల్‌ప్లాంట్‌లో విధులు..
- మృతుడు శ్రీకాకుళం జిల్లా వాసి

తాడిపత్రి రూరల్: శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి మండలం చిన్న హంస గ్రామానికి చెందిన సంజీవరావు(32) అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం బొడాయిపల్లి గ్రామ సమీపంలోని ఓ పొలంలో శనివారం ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. చెట్టుకు వేలాడుతున్న మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే తమకు సమాచారం అందించారని వివరించారు. సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి మృతదేహాన్ని కిందకు దింపినట్లు తెలిపారు. ఆత్మహత్య చేసుకున్న ప్రదేశానికి కొద్ది దూరంలో మృతుడి ఆధార్, ఏటీఎం కార్డులు సహా పగిలిపోయిన సెల్‌ఫోన్ లభ్యమైనట్లు చెప్పారు. వాటి ఆధారంగా మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని పేర్కొన్నారు. కర్నాటక రాష్ట్రం బళ్లారి జిల్లా తోర్నగల్లులోని స్టీల్‌ప్లాంట్‌లో పని చేసే సంజీవరావు అనంతపురం జిల్లా తాడిపత్రి సమీపానికి వచ్చి ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారో అంతుబట్టడం లేదని ఎస్ఐ తెలిపారు. మృతునికి భార్య ధనలక్ష్మి, ఒక కుమారుడు ఉన్నట్లు ఎస్ఐ వివరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

కిడ్నీ వ్యాధితో కూలీ మృతి


సింహాద్రి(ఫైల్)

మందస: మందస మండలంలో ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధి మరణాలు కొనసాగుతున్నాయి. పెద్దకేశుపురం గ్రామానికి చెందిన తోట సింహాద్రి(50) అనే వ్యవసాయ కూలీ శనివారం ఉదయం కిడ్నీ వ్యాధితో మరణించాడు. గత రెండేళ్లుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న సింహాద్రి వ్యాధిని బాగు చేసుకునేందుకు ఉన్న నాటుబండి, ఎద్దులను కూడా అమ్మేశాడు. వ్యాధి ముదరగా, కనీసం డయాలసిస్ కూడా చేయించుకోలేని స్థితితో సింహాద్రి తుది శ్వాస విడిచాడు. మృతుడికి భార్య లక్ష్మి, కుమారుడు కూర్మారావు, కుమార్తెలు రాజేశ్వరి, కుమారి ఉన్నారు.

రైలు నుంచి జారి పడి ఒకరికి తీవ్ర గాయాలు

సోంపేట: బారువ రైల్వే స్టేషన్ పరిధిలో శుక్రవారం రైలు నుంచి జారిపడిన మాధవరావుకు తీవ్ర గాయాలయ్యాయి. రైల్వే పోలీసులు బారువ సామాజిక ఆస్పత్రిలో చేర్పించి ప్రథమ చికిత్స చేయించారు. పరిస్థితి విషమించడంతో బరంపురం తరలించారు. క్షతగాత్రుడి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పలాస రైల్వే పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


రాజాంలో 50 అడుగుల వినాయక ప్రతిమ వద్ద భక్తుల పూజలు


పాలకొండలోని జట్టివారి వీధిలో విశ్వరూప గణపతి


నరసన్నపేట భవానీపురంలో తులాభారంలో ఉన్న వినాయకుడు


ఎచ్చెర్ల మండలం కేశవరావుపేటలో పూజలు అందుకుంటున్న గణనాథుడు


శ్రీకాకుళంలోని చిత్తరంజన్‌వీధిలో పంచముఖ గణనాథుడు


వజ్రపుకొత్తూరు: కొత్తపేట పిల్లవారివీధిలో పూజలందుకుంటున్న విశే

గణనాథుడో
సంబర

గణపతి నవరా
వారం నుంచి
భమయ్యాయి.
వివిధ ఆకృతుల
వినాయక విగ్ర
విశేషంగా ఆకర్
పెద్ద విగ్రహాలన
లు ఏర్పాటు చే
సైతం అధిక స
మండపాలను
చేసుకొని పూజ
నవరాత్రుల స
సాంస్కృతిక కా
కూడా ఏర్పాట
పట్టణాలు.. ప
కనిపిస్తున్నాయి


కంచిలిలోని ఎస్‌బీఐ కూడలి వద్ద పూజలందుకుంటున్న గణపతి


టెక్కలి గొల్లవీధిలో వినాయకుడిని మోసుకువెళ్తున్న ఆంజనేయస్వామి


వీరఘట్టం కూరాకులవీధిలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి


సారవకోటలోని బ్రాహ్మణ వీధిలో కొలువుదీరిన భారీ వినాయక


...ఘ్నేశ్వరుడు


ఎల్.ఎన్.పేట మండల కేంద్రంలో పూజలందుకుంటున్న వినాయకుడు

...చ్చె... ...ం తెచ్చె

...త్రులు శుక్ర ...వైభవంగా ప్రారం... వాడవాడలా ...ల్లో కొలువైన ...హాలు భక్తులను ...ర్షిస్తున్నాయి. పెద్ద ...రు ఉత్సవ కమిటీ ...శాయి. గ్రామాల్లో ...ంఖ్యలో గణపతి ...ప్రజలు ఏర్పాటు ...జలు చేస్తున్నారు. ...ందర్భంగా ...ర్యక్రమాలను ...ు చేయడంతో ...ల్లెలు సందడిగా ...ం.


శ్రీకాకుళంలోని బ్యాంకర్స్‌కాలనీలో పరశురాముడు వేషధారణలో విఘ్నేశ్వరుడు


రేగిడిలో ఆకట్టుకుంటున్న పంచముఖ గణనాథుడు


శ్రీకాకుళం రైతుబజారు వద్ద బాహుబలి వినాయకుడు


శ్రీకాకుళంలోని మంగువారితోటలో నాన్నకుప్రేమతో వినాయకుడు


ఆమదాలవలస: మెట్టక్కివలసలో రూపాయి నాణేల వినాయకుడు


...విగ్రహం


హిరమండలం బ్యారేజీ సెంటర్‌లో నాగసర్పంపై కొలువుదీరిన గణపతి


ప్రత్యేక ఆకర్షణగా ఉన్న టెక్కలి రోటరీనగర్-1 వినాయకుడు


కవిటి: బొరివంక గోధుమనారు గణపతి వద్ద భక్తులు

శ్రీకాకుళం | ఆదివారం | ఆగస్టు | 27 | 2017 సాక్షి

తీరభూముల కబ్జాను అడ్డుకుంటారా?

- అక్రమ రొయ్యల చెరువులపై రెవెన్యూ అధికారుల దృష్టి

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల, రణస్థలం మండలాల్లోని తీరం భూములు కబ్జాకు గురవుతున్నాయి. అధికార పార్టీ నాయకులే కబ్జాకు పాల్పడుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. తీరం వెంబడి భూములను అక్రమణ, రొయ్యలు చెరువుల నిర్మాణం, పక్క జిల్లావారికి లీజుకు ఇచ్చి కోట్లకు పడగలెత్తుతున్నారని ఆరోపణలున్నాయి. అయినప్పటికీ రెవెన్యూ అధికారులు స్పందించడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అనుమతులు ఉన్న రొయ్యల చెరువులు చాలా తక్కువ. సర్వే చేసి అక్రమ నిర్మాణాలుగా నిర్ధారించగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపు కుంటున్నారు. ప్రస్తుతం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు తీరంలో సర్వే నిర్వహిస్తున్నారు. తీరప్రాంత భూములు అక్రమణ, కబ్జా, రొయ్యల చెరువులు తవ్వకం ఇలా పలు అంశాల్లో సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సర్వేమేరకు చర్యలు తీసు కుంటారో? లేదో? నిరీక్షించాల్సి ఉంది. నోటీసుకు సమాధానం ఇవ్వకున్నా క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. పోలీసు కేసులు పెట్టి అక్రమణ అడ్డకోవాలి. కానీ అలా జరగటం లేదు. కబ్జా నియంత్రణ చర్యలు మొక్కుబడిగానే ఉంటున్నాయి. భూములు చేతులు మారటం, లీజుకు ఇచ్చుకోవటం కొనసాగుతూనే ఉన్నాయి.

ఎచ్చెర్ల మండలంలో..

బొంతలకోడూరు, లావేటిపేట, కుప్పిలి, బుడగుట్లపాలేం సముద్ర తీరంలో అక్రమణలు అధికంగా ఉన్నాయి. డి.పట్టాలు, ప్రభుత్వ భూముల్లో రొయ్యల చెరువులు అక్రమంగా నిర్మించారు. బుడగుట్లపాలేం, కుప్పిలి ప్రాంతంలో ఊటడ్డ సైతం అక్రమణలకు గురైంది. ఇలా వందల ఎకరాల్లో అక్రమణలు ఉన్నాయి. చెరు వులు సైతం వంద ల్లో ఉన్నాయి.


బుడగుట్లపాలేం వద్ద రొయ్యల చెరువులు


ఆక్రమణలకు గురవుతున్న ఊట చెరువు


మెంటాడ సమీపాన నిర్మాణంలో ఉన్న చెరువులు

సీఆర్ జెడ్ నిబంధనలు కనీసం అమలు కావటం లేదు. 15 ఏళ్లుగా అక్రమ వ్యాపారం సాగుతోంది. ఏడాది అక్రమ చెరువులు నిర్మాణం మరింత పెరిగింది. అయినా అధికారుల్లో చలనం లేకపోవడం గమనార్హం.

రణస్థలం మండలంలో..

దోనిపేట, మెంటాడ, చినకొవ్వాడ ప్రాంతాల్లో విస్తారంగా రొయ్యలు చెరువులు తవ్వుతున్నారు. సీఆర్ జెడ్ నిబంధనల మేరకు 500 ఎకరాల లోపు నిర్మాణం, ఆక్రమణలు ఉండకూడదు. ఇక్కడ కనీసం 10 మీటర్లు కూడా లేకుండా తవ్వకాలు చేపడుతున్నారు. ప్రారంభంలో పదుల సంఖ్యలో ఉండే నిర్మాణాలు అధికారుల నిర్లక్ష్యం వల్ల వందల్లో సాగుతున్నాయి. వేసేటప్పుడు వేప మొక్క పెరిగాక అమ్మోరు అన్న చందంగా తయారైంది ఆక్రమణల పరిస్థితి. మరోపక్క ఆక్వాకల్చర్ పరిశ్రమల అక్రమ చెరువువల్ల ప్రమాణాలు పాటించకపోవడంతో పర్యావరణానికి ముప్పువాటిల్లుతోందని ప్రజలు అందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఆక్రమణలపై నివేదిక

తీరం మొత్తం సర్వే చేస్తున్నాం. జాయింట్ కలెక్టర్ ఆదేశాలపై సర్వే జరగుతుంది. ప్రభుత్వ, డి పట్టాభూములు, సీఆర్‌జెడ్ పరిధిలో భూములు, సీఆర్‌జెడ్ నిబంధనలు అమలు చేయక పోవటం తదితర అంశాలపై సమగ్ర సర్వే సాగుతోంది. ఉన్నతాధికారులకు పక్కాగా నివేదిక అందిస్తాం. అక్రమణలను అడ్డుకుంటాం. కబ్జాదారులపై చర్యలు తప్పవు. గతంలో నోటీసులు కూడా జారీచేశాం. చాలా మంది స్పందించటం లేదు.

-కిమిడి రామ్మోహనరావు,తహసీల్దార్, ఎచ్చెర్ల

- కె శ్రీరాములు, తహసీల్దార్, రణస్థలం

వచ్చేనెలలో 'ఉపాధి' తనిఖీ కేంద్ర బృందం పర్యటన

- డ్వామా పీడీ కూర్మారావు


డ్వామా పీడీ కూర్మారావుకు ఫిర్యాదు చేస్తున్న ఢిల్లీరావు

ఇచ్ఛాపురం రూరల్: ఉపాధిహామీ పనులు, రికార్డులను తనిఖీ చేసేందుకు వచ్చేనెల మొదటి వారంలో కేంద్ర బృందం జిల్లాలో పర్యటనించనుందని డ్వామా పీడీ హెచ్ కూర్మారావు తెలిపారు. శనివారం ఆయన మండలంలోని ఉపాధి సిబ్బందితో సమావేశమయ్యారు. మండల స్థాయిలో 09 అంశాలపైన, జిల్లా స్థాయిలో 24 అంశాలపైన కేంద్ర బృందం పర్యవేక్షించనుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి మండలానికీ జిల్లా నుంచి లింక్ ఆఫీసర్‌ను నియమించినట్లు తెలిపారు. ఉపాధి ఛీఫ్ సెక్రెటరీ ధినేష్‌కుమార్ ఆదేశాల మేరకు ఈ బృందం మండలంలో పర్యటిస్తుందని తెలిపారు. సమావేశంలో జిల్లా విజిలెన్స్ అధికారి ఆర్ వెంకటరమణ, ఎంపీడీఓ పి రామకృష్ణ, ఏపీఓ ప్రమీల పాల్గొన్నారు.

ఉపాధి పనులు తగ్గాయని ఫిర్యాదు

మండలంలో గత సంవత్సరం కంటే ఈ ఏడాది ఉపాధి పనులు తగ్గాయని ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, కీర్తిపురానికి చెందిన లోపింటి దీన బందురెడ్డి డ్వామా పీడీ కుర్మారావుకు ఫిర్యాదు చేశారు. గతంలో కాకుండా ఈ పనిదినాల్లో కూలీలకు వేతనాలు తగ్గడంతో పాటు కొందరికి ఇంకా వేతనాలు అందలేదని ఫిర్యాదు చేశారు. త్వరలోనే సమస్య పరిష్కారిస్తానని పీడీ తెలిపారు.

పారామెడికల్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లాలో గుర్తింపు పొందిన ప్రయివేట్ పారామెడికల్ కళాశాలలో పారామెడికల్ కోర్సులో చేరేందుకు దరఖాస్తులు కొరుతున్నట్టు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సనపల తిరుపతిరావు తెలిపారు. ఇంటర్మీడియట్‌లో బైపీసీ గ్రూపు ఉత్తీర్ణులైన వారికి ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు www. appmb. org. in లో నమోదు చేయాలని తెలిపారు. సంబంధిత కాపీలు, సర్టిఫికేట్ల జెరాక్సులతో దరఖాస్తులను సెపెంబర్ 5వతేదీ లోగా డీఎంహెచ్ఓ కార్యాలయానికి అందజేయాలని తెలిపారు. మరిన్ని వివరాలకు వెబ్‌సైట్‌లో చూడాలని కోరారు.

ఏకీకృతంతో అన్యాయం చేయొద్దు

- మంత్రి గంటాకు కాంట్రాక్ట్ లెక్చరర్ల వినతి


మంత్రి గంటాకు వినతిపత్రం అందజేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్ల సంఘం ప్రతినిధులు

శ్రీకాకుళం: ఏకీకృత సర్వీస్ రూల్స్‌తో కాంట్రాక్ట్ లెక్చరర్లకు అన్యాయం చేయొద్దని కాంట్రాక్ట్ లెక్చరర్ల సంఘం ప్రతినిధులు రాష్ట్ర మానవ వనరులశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావును కోరారు. ఆదివారం ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు నేతృత్వంలో వారు మంత్రిని కలిసి సమస్యలు విన్నవించారు. తెలంగాణాలో వలే ఇక్కడ కూడా బేసిక్ పే అమలుచేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందించారు. తమకు అన్యాయం జరగకుండా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారని కాంట్రాక్ట్ లెక్చరర్ల సంఘ రాష్ట్ర ప్రతినిధులు ఎస్.దొరబాబు, హెచ్ రామ్మోహన్‌దొర చెప్పారు. ముఖ్యమంత్రితో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చిటన్లు తెలిపారు. మంత్రిని కలిసినవారిలో వేణుగోపాలరావు, ఠాగూర్, రామ్‌ప్రసాద్ తదితరులు ఉన్నారు.

రైతు ఆశలకు గండి!


గండి పడిన పోగడవెల్లి చానల్ గెడ్డ


లాబర గ్రామ సమీపంలో కొనేరు చేరువుకు పడిన గండి

- పోగడవెల్లి గెడ్డకు గండి
- గుమ్మాగెడ్డ పొంగి జలమయమైన పొలాలు
- 350 ఎకరాల్లో నీట మునిగిన వరి
- లాబర కొనేరు చెరువుకూ గండి

పాతపట్నం: ఒడిశా, పాతపట్నం ప్రాంతంలో వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు లాబర గ్రామం వద్ద పోగడవెల్లి చానల్ గెడ్డకు గండి పడింది. అలాగే గుమ్మాగెడ్డ పొంగిపొర్లుతోంది. వందలాది ఎకరాల పొలాలు నీటమునిగాయి. శనివారం ఉదయం పంటపోలాల్లోకి నీరు ప్రవాహం రావడంతో రైతులు ఆందోళనచెందుతున్నారు. మండలంలోని లాబర, సింగిపురం, పెద్దలోగిడి, బగదల, దేవుదల, పాతపట్నం, కాపుగోపాలపురం, హరిజన గోపాలపురం, ఏఎస్ కవిటి, చాకిపల్లి, కాగువాడ, బూరగాం, కొరసవాడ తదితర గ్రామాల్లో వరి ఎదలు, వరినారుమళ్ల సుమారు 350 ఎకరాలు నీట మునిగాయి. ఏఎస్ కవిటి వద్ద గుమ్మాగెడ్డ నీరు పంటపోలాల్లోకి చేరిందని రైతులు చెబుతున్నారు. పంటపోలల్లో నీరు రెండు రోజులు ఉంటే ఎదలు పోతాయని లాబర, సింగిపురం గోపాలపురానికి చెందిన రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లాబర సమీపంలోని కోనేరు చెరువుకు ధర్మాన నారాయణరావు పంటపోలం వద్ద గండి కొట్టడంతో రూ.2.50లక్షలు పెట్టుబడిపెట్టి వేసిన చేప పిల్లలు పోయి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెంబూరు గ్రామానికి చెందిన జగన్నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లాబర గ్రామానికి చెందిన రైతులు పోగడవెల్లి చానల్ గెడ్డకు, కోనేరు చెరువుకు పడిన గండిని ఇసుక బస్తాలతో పూడుస్తున్నారు. గత సంవత్సరం గుమ్మగెడ్డకు ప్రభుత్వం రూ.50లక్షలతో నీరు–చెట్టు పథకం కింద పనులు చేపట్టారు. అయినా పంటలకు నీట ముంపు తప్పలేదని రైతులు అంటున్నారు. గుమ్మగెడ్డ పనులను టీడీపీ నాయకులు సక్రమంగా చేపట్టలేదని రైతులు ఆరోపిస్తున్నారు. పనులు సక్రమంగా చేసినట్లయితే వరద నీరు పంట పోలాల్లోకి వచ్చేది కాదని కాపుగోపాలపురం, పాతపట్నం రైతులు అంటున్నారు. ముంపు ప్రాంతాల్లో రెవెన్యూ, వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులు పర్యాటించారు.

వీరఘట్టంలో భారీ వర్షం

- జలమయమైన లోతట్టు ప్రాంతాలు


వెంకమ్మ చెరువులో పరవళ్లు తొక్కుతున్న నీరు


కుంబిడి గెడ్డలో నీటి ఉద్ధృతి

వీరఘట్టం: కొద్ది రోజులుగా ఊరిస్తున్న మేఘాలు ఎట్టకేలకు భారీ వర్షంగా మారాయి. ఉరుములు, మెరుపులతో కుండపోత కురిసింది. శుక్రవారం సాయంత్రం 5.30 నుంచి రాత్రి 8.30 గంటల వరకు ఏకదాటిగా వర్షం కురిసింది. మండలంలో గరిష్టంగా 5.52 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఉరుములు, మెరుపుల వల్ల చిన్నారులు, వృద్ధులు, మహిళలు భయాందోళనకు గురయ్యారు. ఎండ తీవ్రతతో పగలంతా వేడెక్కిన వాతావరణం భారీ వర్షంతో ఒక్కసారిగా చల్లబడింది. దీంతో ప్రజలు ఉపశమనం పొందారు. రోడ్లన్నీ బురదమయమై పాదచారులు, వాహనచోదకులు అవస్థలు పడ్డారు. స్థానిక హైస్కూల్ ప్రాంగణం చెరువును తలపిస్తోంది. వెంకమ్మ చెరువువద్ద నీటి ప్రవాహం పరవళ్లు తొక్కుతూ ఆహ్లాదకరంగా మారింది. రాజపురం జంక్షన్ వద్ద కుంబిడి గెడ్డ వరదనీరు ఉద్ధృతంగా మారింది.

పల్లెకు పన్నుపోటు!

- ప్రెస్‌యాప్ ద్వారా ప్రతి ఇంటికి జియోట్యాగింగ్
- పూర్తిస్థాయిలో వివరాల సేకరణ
- వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు
- సామాన్యులపై పెరగనున్న భారం

పాతశ్రీకాకుళం: పల్లెలపై మరింత పన్నుభారం పడనుంది. ప్రస్తుతం చెల్లిస్తున్న దానికంటే రెండింతలు అదనంగా వసూలు చేయనున్నట్లు సమాచారం. ఈ పద్ధతి ద్వారా పంచాయతీలకు అదనపు ఆదాయం.. సామాన్యులపై అదనపు వడ్డన పడనుంది. పంచాయతీ సాంకేతిక పరిజ్ఞానం (ప్రెస్‌యాప్)ను పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా ఇంటిని జియో ట్యాగింగ్ చేస్తే ప్రభుత్వ వెబ్‌సైట్‌లో వీటి వివరాలు నమోదు కానున్నాయి. రానున్న రోజుల్లో ఇంటిపన్ను మరింత పెరిగే అవకాశం ఉందంటూ పల్లెవాసులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఈ యాప్ ద్వారా పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో వివరాలు సేకరిస్తున్నారు. ఆధునిక పరిజ్ఞానాన్ని జోడించి ఇళ్లకు సంబంధించిన కచ్చితమైన సమాచారాన్ని సేకరిస్తున్నారు. గృహాలు, ప్రభుత్వ, ప్రభుత్వేర పాఠశాలలు, కుటీర పరిశ్రమలు, ఆలయాలు, చర్చిలు, మసీదులు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నారు. ఈ సర్వేను త్వరితగతిన చేపట్టేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నా కొన్ని గ్రామాల్లో మాత్రం సాంకేతిక కారణాలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. శ్రీకాకుళం రూరల్ మండలంలో ఇరవై రోజులుగా ఈ ప్రక్రియ చురుగ్గా సాగుతోంది.

ఇదీ పరిస్థితి..

సర్వేలో భాగంగా ప్రతి నిర్మాణానికి ఫొటో తీసి జియో ట్యాగింగ్ చేస్తారు. ఇంటి కొలతలతో పాటు యజమాని వివరాలు, డోర్ నంబర్‌తో సహా అన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఇల్లు ఎంత విస్తీర్ణంలో నిర్మించారో కొలుస్తారు. డ్రైనేజీ కాలువలు, ఇతర నిర్మాణాలు పరిశీలించనున్నారు. ఒక్కో ఇంటికి ఒక్కో అసెస్మెంట్ అంకెను కేటాయిస్తారు. అన్ని వివరాలను కంప్యూటర్‌లో నమోదు చేసి ఇంటి యజమాని ఆధార్‌తో అనుసంధానం చేస్తారు. ఇంటిపన్ను విధింపుకు ప్రజాభిప్రాయం కోసం గ్రామసభలు కుడా నిర్వహించనున్నారు. అక్కడున్న ప్రభుత్వ ప్రైవేట్ విలువలను పరిగణనలోకి తీసుకుంటారు. అనంతరం ఉన్నతాధికారుల అనుమతి తీసుకొని పన్నులను నిర్ధారిస్తారు. అయితే ప్రభుత్వం మాత్రం పరిపాలన పారదర్శకంగా చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

పల్లెకు భారం..

ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన విధానం వల్ల పంచాయతీలకు ఆదాయం గణనీయంగా పెరుగుతుండగా సామాన్యులకు మాత్రం పెనుభారం కానుంది. ఇదివరకే సర్పంచ్, గ్రామ కార్యదర్శి నిర్ణయం మేరకే ఇంటి నిర్మాణాలు ఆధారంగా పన్ను విధించేవారు. ప్రస్తుత రోజుల్లో పేదలు కుడా భవిష్యత్ అవసరాల దృష్ట్యా పెద్ద ఇళ్లను నిర్మించుకుంటున్నారు. ప్రతిఇంటినీ ఆన్‌లైన్ చేస్తేమాత్రం ఇంటిపన్నులు తప్పక చెల్లించాల్సిందేనంటూ కొందరు అభిప్రాయపడుతున్నారు. అయితే స్థలంతో పాటు ఇంటిని పరిగణనలోకి తీసుకొని పన్ను విధిస్తే మాత్రం అప్పుడున్న పన్నులకు మరో రెండు రెట్లు పెరిగే అవకాశం లేకపోలేదు.


జియో ట్యాగింగ్ ప్రక్రియకు సిద్ధమైన గ్రామం

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే..

ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు సర్వే చేస్తున్నాం. ఇంటికి సంబంధించిన కొలతలు, ఆస్తి విలువలను రికార్డుల్లో నమోదు చేసి ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నాం. దీనివల్ల ప్రతి గ్రామానికి ఒక రికార్డు భద్రంగా ప్రభుత్వ ఆధీనంలో ఉండనుంది. ప్రస్తుతం జరుగుతున్న సర్వే ప్రకారం ఇంటి పన్ను పెరుగుతుందో తగ్గుతుందో అన్నది ఉన్నతాధిరులే నిర్ణయిస్తారు.

– నిశ్చల, ఈఓపీఆర్‌డీ, శ్రీకాకుళం

హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి శాంతి


రెడ్డి శాంతి

శ్రీకాకుళం అర్బన్: రాష్ట్రంలో చంద్రబాబు సర్కారు హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తోందని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి శాంతి ఆరోపించారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల నంద్యాలలో శిల్పా చక్రపాణిరెడ్డిపై జరిగిన హత్యా ప్రయత్నాన్ని ఆమె ఖండించారు. నడి రోడ్డుపై కత్తులు, తుపాకులతో టీడీపీ నాయకులు చెలరేగుతుంటే సీఎం చంద్రబాబు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఎన్నికల కోడ్ ఉంటున్న సమయంలో తెలుగుదేశం నాయకులు, రౌడీషీటర్లు తుపాకులు, కత్తులతో తిరుగుతుంటే పోలీసులు మిన్నకుండడం ఆశ్చర్యంగా ఉందన్నారు. నిజాయతీ పరుడైన చక్రపాణిరెడ్డి తన పదవికి రాజీనామా చేసి పార్టీలో చేరి సోదరుని ఎన్నికల్లో పాల్గొన్నారని, ఈ విషయంలో నీతిలేని పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు మాట్లాడే హుక్కు లేదన్నారు, త్వరలోనే ప్రజలు వీరికి బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. వెన్నుపోటు రాజకీయాలకు పాల్పడిన చంద్రబాబుకు వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే హక్కులేదని స్పష్టం చేశారు.

హెచ్‌ఎంల పదోన్నతుల కౌన్సెలింగ్ రేపు

శ్రీకాకుళం: జిల్లా పరిషత్ యాజమాన్య పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయ పోస్టులను పదోన్నతులపై భర్తీ చేయనున్నట్లు డీఈఓ ఆబోతుల ప్రభాకరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు శ్రీకాకుళం బాలికోన్నత పాఠశాలలో ప్రక్రియ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. అర్హులంతా ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరుకావాలని సూచించారు.

ఆటో బోల్తా- ఐదుగురికి గాయాలు

కొత్తూరు: మండలంలోని జోగిపాడు మలుపు వద్ద శనివారం ఆటో బోల్తా పడిన ఘటనలో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఇరపాడు నుంచి హడ్డుబంగి వెళ్తున్న ఆటో గోగిపాడు మలుపు వద్ద అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఒడిశాకు చెందిన ప్రఫుల్ల పాణి, అలాదిన్ పాణి, ఇరపాడుకు చెందిన మీసాల వరలక్ష్మి, గొర్లె పెద్దబాబు, మీసాల సునామీలకు గాయాలయ్యాయి. వరలక్ష్మి, పెద్దబాబుల పరిస్థితి విషమించడంతో పాలకొండ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రఫుల్ల పాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విజయకుమార్ చెప్పారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి


మొక్కలు నాటుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి

శ్రీకాకుళం: పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ వద్ద ఏపీహెచ్‌బీ కాలనీలోని నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాల ఆరవణలో అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. నగరపాలక సంస్థ కమిషనర్ పీఏ శోభతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. ఒక్కొక్కరూ కనీసం ఐదు మొక్కలైనా నాటాలన్నారు. అనంతరం నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, శ్రీ సత్యసాయి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా అటవీశాఖాధికారి బి.ధనుంజయరావు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం.కె.నాయుడు, జిల్లా అటవీశాఖ సిబ్బంది, అర్బన్ ప్లానర్ వై.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రూ.1.60 లక్షలు పలికిన వినాయక లడ్డూ


లడ్డూను దక్కించుకున్న భక్తులు

శ్రీకాకుళం సిటీ: నగరంలోని నానుబాల వీధిలోని శ్రీవిజయగణపతి ఆలయంలో నవరాత్రి మహోత్సవాల సందర్భంగా లడ్డూ వేలం వేశారు. నగరానికి చెందిన వారణాసి మధుసూదనరావు, పి.ఖాలీలు రూ.1.60 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. అంతకుముందు తెన్నేటి విక్రమశర్మ, పెంటా శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్ శర్మల ఆధ్వర్యంలో సుప్రభాతసేవ, సువర్ణపుష్పాలంకరణ, 180 మంది భక్తులతో నవరాత్రి దీక్షాధారణ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారిని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు దంపతులు, మాజీ ఎమ్మెల్యే గుండ అప్పలసూర్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అంధవరపు వరాహనర్సింహం, ఎస్పీ సతీమణి దర్శించుకున్నారు.

బొంతు ఒరియాలను ఎస్టీల్లో చేర్చవద్దు

- గిరిజన ఐక్యవేదిక అధ్యక్షురాలు భూదేవి


సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన ఐక్యవేదిక నాయకులు

హిరమండలం: బొంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దని గిరిజన ఐక్యవేదిక నాయకులు పడాల భూదేవి, కె.కాంతారావులు కోరారు. శనివారం హిరమండలంలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో గిరిజనుల ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒడిశా నుంచి సుమారు 10 వేల బొంతు ఒరియా కుటుంబాలు వలస వచ్చాయని చెప్పారు. వీరిలో చాలామంది అక్రమంగా గిరిజన ధ్రువపత్రాలు సంపాదించి ఉద్యోగాలు పొందారన్నారు. దీంతో అర్హులైన గిరిజనులకు రిజర్వేషన్లలో తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. ప్రభుత్వం స్పందించి అర్హులకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో గిరిజన ఐక్యవేదిక నాయకులు ఎర్రంనాయుడు, శంకరరావు, ఆదినారాయణ, సింహాచలం, సంఘ ప్రతినిధి కైలాష్ సాహు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాల్సిందే



రిలే నిరాహార దీక్షలు చేస్తున్న వీఆర్‌ఏలు

రణస్థలం : గ్రామ రెవెన్యూ సహాయకుల వేతనాలు పెంచి వారి సమస్యలను పరిష్కరించకుంటే పోరాటం ఉద్ధృతం చేస్తామని ఏపీ వీఆర్‌ఏ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు అల్లు సత్యనారాయణ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్. అమ్మన్నాయుడు హెచ్చరించారు. వీఆర్‌ఏల వేతనా లు రూ.18 వేలకు పెంచాలని, 010 పద్దు కింద ప్రతి నెలా 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని కోరుతూ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్‌ఏలు గ్రామ పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తున్నా ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని దుయ్యబట్టారు. మేం ఆధికారంలోకి వస్తే రూ.15 వేలు వేతనం అందజేస్తామని ఎన్నికల ముందు చెప్పిన చంద్రబాబు ఇప్పుడు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. వీఆర్‌ఏలను రెగ్యులర్ చేసి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షల్లో వీఆర్‌ఏలు ఎన్.సీతప్పడు, బి.సన్యాసమ్మ, డి.పాపారావు, డి.గురయ్య, చిన్నయ్య పాల్గొన్నారు.

కుళాయిల ద్వారా మురుగునీరా?


- పలాస–కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయం వద్ద వైఎస్‌ఆర్‌సీపీ నాయకుల నిరసన


కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మున్సిపల్ కుళాయిల ద్వారా మూడు నెలలుగా మురుగునీటిని సరఫరా చేస్తున్నారని, తక్షణమే స్పందించి మంచినీటి సరఫరా చేయకపోతే సహించేది లేదని వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ పలాస సమన్వయకర్త డాక్టర్ సీదిరి అప్పలరాజు స్పష్టం చేశారు. శనివారం ఉదయం విడుదలైన మున్సిపాలిటీ మురికి నీటిని సీసాలు, కవర్లలో నింపు మహిళలతో కలిసి పలాస–కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ పిల్ల జగన్‌మోహన్‌రావుతో పాటు నీటి సరఫరా విభాగం ఇంజనీరింగ్ ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ మురికినీటితో వేలాది మంది రోగాల పాలవుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా స్పందించకపోతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. దీనిపై స్పందించిన మున్సిపల్ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు పంప్‌హౌస్ వద్దకు వెళ్లి బావిలో క్లోరినేషన్ చేపట్టారు. ఆదివారం ఉదయానికి మంచినీరు అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు దువ్వాడ శ్రీకాంత్, అధికార ప్రతినిధి బళ్ల గిరిబాబు, నాయకులు డబ్బీరు భవానీశంకర్, దున్న సత్యం, బదకల పులిరాజు, సన్యాసిఆప్టో, అంబటి ఆనందరావు, బోనెల రాము, కంబాల ఆనందరావు, సాన ఆనంద్, రామారావు, వైకుంఠరావు, వల్లభ, రాజారావు, యాళ్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



జీటీ రోడ్డులో వర్తక వ్యాపారులు ఏర్పాటుచేసిన గణనాథుడు



అరసవల్లి బొంపాడవీధిలో పూజలందుకుంటున్న గణపతి



మండలవీధిలో కొలువుదీరిన గణేషుడు



మొండేటివీధిలో లక్ష్మీగణపతికి వెండి అలంకరణ



రైతుబజారులో రైతులు ఏర్పాటు చేసిన గణనాథుడు

సిద్ధి గణపతి జయహో..!

- ఘనంగా వినాయక చవితి వేడుకలు
- వాడవాడలా కొలువుదీరిన గణనాథులు

శ్రీకాకుళం సిటీ:

వినాయక చవితి వేడుకలు అంబరాన్నంటాయి. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా వాడవాడలా గణనాథులు కొలువుదీరారు. సుందరంగా తీర్చిదిద్దిన మండపాల్లో శుక్రవారం ఉదయాన్నే గణేషుని విగ్రహాలను కొలువుదీర్చి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మరికొందరు ఇళ్లలోనే బొజ్జ గణపయ్యకు ఉండ్రాళ్లు సమర్పించి విశేష పూజలు నిర్వహించారు. పలు వినాయక ఆలయాల్లో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు.

- షోడశ(16)గణపతుల శాలాహారసహిత శ్రీసంపత్ వినాయక దేవాలయం (మంగువారితోట)లో అర్చకులు ఆరెవెల్లి మోహనకృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీధర్మశాస్త్రా దేవాలయంలో అర్చకులు వేదుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గణపతి హోమాలు జరిపించారు. పూజా కార్యక్రమంలో మిమిక్రీ శ్రీనివాస్, ధర్మకర్త ఎల్.నందికేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు. మొండేటివీధిలోని శ్రీలక్ష్మిగణపతి ఆలయంలో ఉత్సవమూర్తికి క్షీరాభిషేకం, వెండితో విశేష అలంకరణ, మూలమంత్ర హోమం నిర్వహించారు. ఇలిసిపురంలో శ్రీవరసిద్ధి వినాయక పంచాయతన దేవాలయంలో గుమ్మా లక్ష్మీగణేష్‌శర్మ ఆధ్వర్యంలో వసంతపూజ, సహస్ర నాగవల్లీ దళార్చన, క్షీరాభిషేక సేవ, విశేషపూజలు చేశారు.

స్టేడియంలో గణపతి ఉత్సవాలు

శ్రీకాకుళం న్యూకాలనీ: నగరంలోని కోడిరామ్మూర్తి స్టేడియంలో గణపతి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. క్రీడాప్రాంగణంలో గణనాథుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. డీఎస్‌డీఓ బి.శ్రీనివాస్‌కుమార్, వెటరన్ క్రీడాకారులు, క్రీడాకారులు పూజలు చేశారు.

ఘనంగా గణనాథుని వేడుకలు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): గణేషుని ఉత్సవాలను నగరవాసులు ఘనంగా జరుపుకున్నారు. రైతుబజారు, వైష్ణవుపీధి, హడ్కోకాలనీ, ఆర్‌కె నగర్, బొందిలీపురం, శాంతినగర్‌కానీ, రైతుబజారులో గణనాథునికి విశేష పూజలు నిర్వహించారు. వైష్ణవు వీధిలోని సంతోషిమాత యువజన సంఘం ఆధ్వర్యంలో పంచలోహ విగ్రహానికి అలంకరణ చేసి పూజలు చేశారు. కార్యక్రమంలో సంఘం పరిమిల్లి సునీల్‌కుమార్, కృష్ణ, ఎం.చంద్రశేఖర్, వరం తదితరులు పాల్గొన్నారు.

గార మండలంలో..

గార: మండలంలో సుమారు 400 మండపాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శాలిహుండం ఎస్సీ కాలనీలో 15 అడుగుల గణనాథున్ని ఏర్పాటు చేశారు. కొర్లాంలోని ఏర్పాటు చేసిన వినాయక పూజా కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పీస శ్రీహరిరావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పోర్టు కళింగపట్నంలో శ్రీ సీతారామ అనాథ సేవాసంఘం ఆధ్వర్యంలో జరిగిన నవరాత్రి సంబరాల్లో సర్పంచ్ మైలపల్లి లక్ష్మీజనార్దన్ దంపతులు పాల్గొని పూజలు చేశారు. గార వైఎస్సార్ జంక్షన్‌లో యువత ఏర్పాటు చేసిన మండపంలో సర్పంచ్ బడగల వెంకటప్పారావు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీకూర్మంలో సర్పంచ్ రామశేషు, కళింగపట్నంలో పొట్నూరు కృష్ణమూర్తి, రామచంద్రాపురంలో అంబటి అంబిక దంపతులు, జొన్నలపాడు, శిమ్మపేట, బందరువానిపేట గ్రామాల్లో స్థానిక యువత ఏర్పాటుచేసిన మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



పొట్టిశ్రీరాములు జంక్షన్ వద్ద నిమజ్జన ఊరేగింపు వినాయకుడు



వైష్ణవువీధిలో పంచలోహ విగ్రహం



బందరువానిపేటలో పూజలందుకుంటున్న వినాయకుడు



హడ్కోకాలనీలో పూజలందుకుంటున్న గణేషుడు



రెల్లివీధిలో శేషపాన్పు వినాయకుడు



ఆదిత్యనగర్‌లో బాహుబలి వినాయకుడు



జామితోటలో అక్షర హాసిని అపార్టుమెంట్‌లో గణనాథుడు



విజయగణపతిని దర్శించుకున్న ఎస్పీ సతీమణి



శిమ్మపేటలో పూజలందుకుంటున్న వినాయకుడు



ఇలిసిపురం రోడ్డులో శివుడి రూపంలో గణనాథుడు

'ప్లానింగ్ అండ్ ద పూర్' గ్రంథ రచయిత?



బి. శ్రీనివాస్ పట్నాయక్
సబ్జెక్టు నిపుణులు
Sky wizards IAS academy, Visakapatnam



జనరల్ స్టడీస్
ఎకానమీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. చాలా సందర్భాల్లో ద్రవ్యోల్బణం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేవారెవరు?
1) పెన్షనర్లు 2) ఉద్యోగులు
3) వినియోగదార్లు
4) రుణగ్రస్తులు

2. నాబార్డ్ నేరుగా ఎవరికి అప్పు ఇస్తుంది?
1) చిన్న రైతులకు
2) గ్రామ చేతిపనివారికి
3) చిరు వ్యాపారులకు
4) పైవేవీకావు

3. మనదేశంలో నగరీకరణ పెరగడానికి కారణం?
1) నగరంలో పరిశ్రమలు, వ్యాపారం పెరగడం
2) గ్రామీణ ప్రాంతాల్లో అధిక జనాభా ఒత్తిడి
3) వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత
4) పైవన్నీ

4. భారత్‌లో 'లక్ష్యం ప్రజాపంపిణీ విధానం (TPDS)'ను ఏ సంవత్సరం నుంచి అమలు చేశారు?
1) 1991 2) 1995
3) 1997 4) 2001

5. 20-పాయింట్ పథకాన్ని ఇందిరాగాంధీ ఏ సంవత్సరంలో ప్రకటించారు?
1) 1973 2) 1975
3) 1977 4) 1976

6. భారత ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండటానికి కింది వాటిలో ముఖ్య కారణం ఏది?
1) అధిక జనసాంద్రత
2) మూలధన కొరత
3) వినియోగం కాని మానవ వనరులు, సహజ వనరుల సహజీవనం
4) స్వల్ప తలసరి ఆదాయం

7. 'బాంబే ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది జాతీయ ఆదాయానికి మూడురెట్లు
2) తలసరి ఆదాయాన్ని రెండు రెట్లు పెంచడం లక్ష్యం
3) 15 ఏళ్లకు ఏర్పాటు చేసిన ప్రణాళిక
4) పైవన్నీ

8. 'దీర్ఘదర్శి ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ) ద్రవ్యోల్బణ రహిత ఆర్థిక సుస్థిరత
బి) సత్వర ఆర్థిక వృద్ధి
సి) సాంఘిక న్యాయం లక్ష్యం
డి) 15 నుంచి 20 ఏళ్ల పరిధి కలిగి ఉండటం
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

9. వాక్యం (ఎ): రెండో పంచవర్ష ప్రణాళికను భారీ పెట్టుబడుల వ్యూహం ఆధారంగా రూపొందించారు
వాక్యం (బి): పబ్లిక్ రంగం అభివృద్ధి చెందితేనే ప్రైవేట్ రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది
1) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ
2) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ కాదు
3) (ఎ) సరైంది, (బి) సరైంది కాదు
4) (బి) సరైంది, (ఎ) సరైంది కాదు

10. భారతదేశంలో వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1960 2) 1965
3) 1970 4) 1968

11. ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయ రంగం నుంచి ఇతర రంగాలకు పనివారిని మార్పు చేయడానికి సూచించేది?
1) వెనుకబాటు తనం
2) సాంకేతిక పురోగతి
3) ఆర్థిక వృద్ధి 4) ఎక్కువ వేతనాలు

12. పెట్టుబడుల ఉపసంహరణల కమిటీ అధ్యక్షుడు ఎవరు?
1) అరుణ్ జైన్
2) రంగరాజన్ 3) అమర్త్య సేన్
4) ఎల్.కె. ఝా

13. హరిత విప్లవ ప్రయోజనాలు.. ఏ సౌకర్యాలున్న ప్రాంతాలకు పరిమితమైనవి?
1) అధిక దిగుబడి రకాల వంగడాలు ఉన్న సౌకర్యాలు
2) నీటి పారుదల సౌకర్యాలు
3) రసాయన ఎరువుల లభ్యత సౌకర్యాలు
4) పంటల మార్పిడి సౌకర్యాలు

14. ప్రపంచీకరణ అంటే వివిధ దేశాల మధ్య స్వేచ్ఛగా ప్రవహించేది..?
1) వస్తువులు 2) పెట్టుబడులు
3) సాంకేతిక పరిజ్ఞానం
4) పైవన్నీ

15. సమష్టి డిమాండ్ పెరుగుదల కారణంగా ఉత్పన్నమయ్యేది?
1) మందకొడి ద్రవ్యోల్బణం
2) డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం
3) వ్యయ ప్రేరిత ద్రోవ్యోల్బణం
4) సప్లయ్ ప్రేరిత ద్రవ్యోల్బణం

16. ఆర్థిక ప్రణాళికలను అమలు చేయడంలో ఏ దేశాన్ని మార్గదర్శకంగా తీసుకున్నారు?
1) రష్యా 2) జపాన్
3) అమెరికా 4) నార్వే

17. మోక్షగుండం విశ్వేశ్వరయ్య "Planned Economy of India"ను ఏ సంవత్సరంలో రాశారు?
1) 1933 2) 1934
3) 1935 4) 1936

18. భారతదేశ ప్రజల ఆర్థిక సంక్షేమానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) ట్రికల్ – డౌన్ బెనిఫిట్
2) వినియోగ వస్తువుల అధిక దిగుమతులు
3) నిలకడతో కూడిన వృద్ధి
4) అసమానతలతో తగ్గింపు

19. రైత్వారీ పద్ధతికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) దీన్ని లార్డ్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టారు
2) 1820లో ప్రవేశపెట్టారు. ఇది 52% ఆచరణలో ఉంది
3) దీన్ని థామస్ మన్రో, రీడ్ పర్యవేక్షించారు
4) పైవన్నీ సరైనవే

20. ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటే?
1) అన్ని కాలాల్లో ఉద్యోగ లభ్యత
2) విశ్రాంత ఉద్యోగులు
3) పూర్తికాలం ఉద్యోగం లేని వ్యక్తులు
4) తక్కువ మంది కావాల్సిన పనిలో ఎక్కువ మంది పనిచేయడం

21. ఏ విధానంలో గ్రామ భూమి సంయుక్త స్వామ్యం పరిధిలో ఉంటుంది?
1) జమీందారీ విధానం
2) మహల్వారీ విధానం
3) రైత్వారీ విధానం 4) పైవేవీ కావు

22. భారతదేశ వ్యవసాయానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) హరిత విప్లవం అంటే వ్యవసాయ ఉత్పత్తుల త్వరిత పెరుగుదల
2) భారత వ్యవసాయం రుతుపవనాల జూదం
3) భారతదేశంలో వ్యవసాయం ద్వితీయ పరిశ్రమ
4) కమతాల సమీకరణ వ్యవసాయం పెరగడానికి ఉపయోగపడుతుంది

23. కింది వాటిలో పేదరికానికి కారణమైన ఆర్థికేతర అంశం ఏది?
1) వ్యవసాయంలో అల్ప ఉత్పాదకత
2) ఆదాయ అసమానతలు
3) అధిక జనాభా పెరుగుదల
4) అధిక నిరక్షరాస్యత

24. 'ప్లానింగ్ అండ్ ద పూర్' అనే గ్రంథాన్ని రాసిందెవరు?
1) బి.ఎస్. మిన్‌హాస్
2) వై.కె. అలఘ్ 3) జగదీష్ భగదత్
4) అమర్త్యసేన్

25. 'కిసాన్ క్రెడిట్ కార్డ్' పథకాన్ని సూత్రీకరించింది?
1) ఆర్.బి.ఐ. 2) జి.ఐ.సి.
3) ఐ.సి.ఐ.సి.ఐ. 4) నాబార్డ్

26. దేశంలో వేగవంతమైన పారిశ్రామీకరణకు ప్రారంభించిన కొత్త విధానం?
1) ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు వివిధ రకాల రాయితీలను కల్పించడం
2) ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయడం
3) అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం
4) పారిశ్రామిక విధానాల్లో సరికొత్త మార్పులకు ప్రణాళికలు వేయడం

27. మన దేశంలో అంత్యోదయ కార్యక్రమం మొదటగా ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) రాజస్థాన్

28. కింది వాటిలో పరోక్ష పన్నుకు ఉదాహరణ?
1) ఎక్సైజ్ పన్ను
2) ఎస్టేట్ పన్ను 3) ఆదాయ పన్ను
4) సంపద పన్ను

29. కింది వాటిలో దేశంలో పేదరికం ఏర్పడటానికి కారణం?
1) తక్కువ ఉత్పాదకత
2) ఉద్యోగిత లేని ఆర్థిక అభివృద్ధి
3) తక్కువ స్థాయి ఆర్థిక అభివృద్ధి
4) పైవన్నీ

30. సాధారణంగా బ్యాంకు రేటులో పెరుగుదల దేన్ని సూచిస్తుంది?
1) మార్కెట్ వడ్డీ రేటులో పతనం
2) సెంట్రల్ బ్యాంకు.. ఇతర వాణిజ్య బ్యాంకులకు రుణాలు ఇవ్వకపోవడం
3) సెంట్రల్ బ్యాంకు సులభ ద్రవ్యవిధానాన్ని అనుసరించడం
4) సెంట్రల్ బ్యాంకు కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించడం

31. జనాభా డివిడెండ్‌కు సంబంధించిన పూర్తి ప్రయోజనాలు పొందడానికి భారతదేశం ఏం చేయాలి?
1) నైపుణ్య వికాసాన్ని పెంపొందించాలి
2) మరిన్ని సామాజిక భద్రత పథకాలను ప్రవేశపెట్టాలి
3) శిశుమరణాల రేటును తగ్గించాలి
4) ఉన్నత విద్యను ప్రైవేటీకరించాలి

32. జతపరచండి.
జాబితా - I
i) నారిమన్ కమిటీ
ii) సరయూ కమిటీ
iii) మల్హోత్రా కమిటీ
iv) నరసింహం కమిటీ
జాబితా-II
a) లీడ్ బ్యాంక్ పథకం
b) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
c) బీమా రంగ సంస్కరణలు
d) బ్యాంకింగ్ సంస్కరణలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

33. జతపరచండి.

బ్యాంకు	స్థాపించిన సంవత్సరం
i) ఐ.సి.ఐ.సి.ఐ.	a) 1955
ii) ఎల్.ఐ.సి.	b) 1956
iii) యు.టి.ఐ .	c) 1964
iv) ఎగ్జిమ్ బ్యాంక్	d) 1982

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

34. జతపరచండి.
జాబితా-I
i) పుర నమూనా
ii) భారీ పరిశ్రమల వ్యూహం
iii) మానవ అభివృద్ధి సూచిక
iv) నవకల్పనల వృద్ధి రేటు
జాబితా-II
a) ఎ.పి.జె. అబ్దుల్ కలాం
b) మహలనోబిస్
c) మహబూబ్ హక్
d) షుంపీటర్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

35. సాధారణ ట్రెజరీ బిల్లుల కాలపరిమితి?
1) 91 రోజులు 2) 94 రోజులు
3) 90 రోజులు 4) 95 రోజులు

36. జతపరచండి.
జాబితా-I
i) మహవీర్ త్యాగి సంఘం
ii) భూతలింగం సంఘం
iii) కె.ఎన్. రాజ్ సంఘం
iv) సి.సి. ఛోక్స్ సంఘం
జాబితా-II
a) ప్రత్యక్ష పన్నుల పరిశీలన
b) పన్ను విధానాల ఆధునికీకరణ
c) వ్యవసాయంపై పన్ను
d) ప్రత్యక్ష పన్నులు
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-a, ii-b, iii-d, iv-c

37. కింది వాటిలో ఏ దక్షిణాసియా దేశం స్థూల జాతీయ సంతోషాన్ని ప్రజల సుఖశాంతులకు సూచికగా పరిగణిస్తోంది?
1) భూటాన్ 2) బంగ్లాదేశ్
3) శ్రీలంక 4) ఆఫ్ఘనిస్తాన్

38. 'వృత్తులవారీ వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంటుంది' అని పేర్కొన్న వారెవరు?
1) ఎ.జి.బి. ఫిషర్
2) కాలిన్ క్లార్క్ 3) మాల్థస్
4) అమర్త్యసేన్

39. MRTP (Monopolies and Restrictive Trade Practices) చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1969 2) 1970
3) 1968 4) 1971

40. మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసిన పారిశ్రామిక తీర్మానం ఏది?
1) 1956 2) 1948
3) 1977 4) 1991

సమాధానాలు

1) 4	2) 4	3) 4	4) 3	5) 2
6) 3	7) 4	8) 4	9) 1	10) 2
11) 3	12) 2	13) 2	14) 4	15) 2
16) 1	17) 2	18) 2	19) 4	20) 4
21) 2	22) 3	23) 4	24) 1	25) 4
26) 2	27) 4	28) 1	29) 4	30) 4
31) 3	32) 1	33) 1	34) 1	35) 1
36) 2	37) 1	38) 2	39) 1	40) 2

Who is the author of "I Do What I Do"?




N. Vijayender Reddy
Subject Expert, Hyderabad.

GENERAL AWARENESS

1. Which of the following became the first video to hit 3 billion views on YouTube in August 2017?
   1) "Sorry" by Justin Bieber
   2) "Gangnam Style" by Psy
   3) "See You Again" by Wiz Khalifa
   4) "Blank Space" by Taylor Swift
   5) "Despacito" by Luis Fonsi
2. Which former RBI Governor is the author of the book "I Do What I Do"? (The book will be launched in September 2017)
   1) D. Subbarao
   2) Dr. Y.V. Reddy
   3) C. Rangarajan
   4) Raghuram Rajan
   5) Bimal Jalan
3. Which State government has formed "Maa" Committees to check mid-day meals quality in schools?
   1) Punjab 2) Haryana
   3) Uttar Pradesh
   4) Bihar 5) Madhya Pradesh
4. Who was elected as the Chairman of FIFA governance committee in May 2017?
   1) Justice Manmohan Singh
   2) Justice V.K. Shali
   3) Justice Suresh Kait
   4) Justice Mukul Mudgal
   5) Justice G.P. Mittal
5. Who was appointed the chairman of National Commission for Minorities (NCM) in May 2017?
   1) Syed Ghayorul Hasan Rizvi
   2) George Kurian
   3) Sunil Singhi
   4) Vada Dasturji Khurshed
   5) None of these
6. Which Hindi actor was honored with the Master Dinanath Mangeshkar Award in April 2017?
   1) Shah Rukh Khan
   2) Salman Khan
   3) Aamir Khan
   4) Akshay Kumar
   5) Anupam Kher
7. Who won the 2017 Pulitzer Prize in fiction for the book "The Underground Railroad"?
   1) C.E. Morgan
   2) Colson Whitehead
   3) Adam Haslett 4) Kelly Link
   5) Margaret Verble





8. As per an IMF report India will overtake which of the following countries in 2022 as the world's fourth largest economy?
   1) USA 2) China 3) Japan
   4) Germany 5) U.K.
9. Yusra Mardini was appointed as UNHCR Goodwill Ambassador in April 2017. She belongs to:
   1) Turkey 2) Yemen
   3) Syria 4) Greece
   5) Lebanon
10. September 28th marks the death anniversary of Louis Pasteur. It is observed as:
    1) World Tuberculosis Day
    2) World Rabies Day
    3) World Heart Day
    4) World Kidney Day
    5) World Health Day
11. The International Council on Monuments and Sites (ICOMOS) has its headquarters at:
    1) Paris 2) Vienna 3) Rome
    4) Venice 5) The Hague
12. The Executive Secretary of the United Nations Framework Convention on Climate Change (UNFCCC) visited India recently. Her name is:
    1) Christiana Figueres
    2) Patricia Espinosa
    3) Federica Mogherini
    4) Sylvie Goulard
    5) Annick Girardin
13. Pudong International Airport is located in which of the following cities?
    1) Seoul 2) Beijing
    3) Shanghai 4) Hongkong
    5) Tokyo
14. Who is the author of the book "On Balance: An Autobiography"?
    1) Justice Anna Chandy
    2) Justice Leila Seth
    3) Justice Fathima Beevi
    4) Justice Sujata Manohar
    5) None of these
15. Which of the following topped the International Institute for Management Development's (IMD) World Competitiveness list released in June 2017?
    1) Hong Kong
    2) Switzerland 3) Singapore
    4) USA 5) Netherlands
16. Where are the headquarters of the World Water Council?
    1) Zurich, Switzerland
    2) Frankfurt, Germany
    3) Marseille, France
    4) Nairobi, Kenya
    5) Sochi, Russia

KEY

1) 5	2) 4	3) 3	4) 4
5) 1	6) 3	7) 2	8) 4
9) 3	10) 2	11) 1	12) 2
13) 3	14) 2	15) 1	16) 3

పక్కా ప్రణాళికతో పది గ్రేడ్ పాయింట్లు



యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్, జీహెచ్ఎస్, నందికొట్కూరు

పదో తరగతిలో పది గ్రేడ్ పాయింట్లు సాధించాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ప్రిపరేషన్ సాగించాలి. మ్యాథమెటిక్స్ సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులు ముఖ్య భావనలపై దృష్టి సారించాలి. నిరంతర, సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానంలోని ప్రశ్నపత్రంపై అవగాహన పెంపొందించుకోవాలి.

అధ్యాయాల విశ్లేషణ: పదో తరగతి గణితంలో మొత్తం 14 అధ్యాయాలున్నాయి. 1, 2, 3, 4, 5, 6, 10వ అధ్యాయాలను పేపర్–1గా, 7, 8, 9, 11, 12, 13, 14 అధ్యాయాలను పేపర్–2గా పేర్కొన్నారు.

పేపర్-1:

1. వాస్తవ సంఖ్యలు; 2. సమితులు; 3. బహుపదులు; 4. రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత; 5. వర్గ సమీకరణాలు; 6. శ్రేఢులు; 10. క్షేత్రమితి

పేపర్-2:

7. నిరూపక రేఖాగణితం; 8. సరూప త్రిభుజాలు; 9. వృత్తానికి స్పర్శ రేఖలు–ఛేదన రేఖలు; 11. త్రికోణమితి, 12. త్రికోణమితి అనువర్తనాలు; 13. సంభావ్యత; 14. సాంఖ్యకశాస్త్రం.

- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం అధ్యాయాలు సాధారణ విద్యార్థికి కూడా సులువుగా అర్థమవుతాయి. శ్రేఢులు, సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు, క్షేత్రమితి, త్రికోణమితి అధ్యాయాలు క్లిష్టమైనవి.
- రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, నిరూపక రేఖాగణితం, క్షేత్రమితి అధ్యాయాల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి ఆస్కారం ఉంటుంది.
- పబ్లిక్ పరీక్షల్లో రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, వర్గ సమీకరణాలు, సాంఖ్యకశాస్త్రం అధ్యాయాల నుంచి మాత్రమే గ్రాఫ్ సమస్యలు ఇస్తారు. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు అధ్యాయాల నుంచి మాత్రమే నిర్మాణ సమస్యలు వస్తాయి. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదనరేఖలు అధ్యాయాల నుంచి సిద్ధాంతాలు, సిద్ధాంత అనువర్తనాలను ఇస్తారు. సీసీఈ విధానం ప్రకారం ప్రశ్నపత్రంలో ఏ అధ్యాయం నుంచైనా, ఏ సమస్యనైనా అడగొచ్చు. అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా అన్ని అధ్యాయాలను అధ్యయనం చేయాలి.




అధ్యాయాలు-ముఖ్యమైన భావనలు


1. **వాస్తవ సంఖ్యలు:** అకరణీయ సంఖ్యల్లో ఏవి అంతమయ్యే దశాంశాలో, ఏవి అంతం కాని ఆవర్తన దశాంశాలో కనుక్కోవడం, $\sqrt{2}$, $5-\sqrt{3}$, $3\sqrt{2}$, $\sqrt{2}+\sqrt{3}$ మొదలైనవి కరణీయ సంఖ్యలు అని నిరూపించే విధానం, మూడు సంవర్గమాన న్యాయాలు – వాటి నిరూపణ, వాటిపై సమస్యలు.
2. **సమితులు:** సమితులు–రకాలు, సమితుల సమ్మేళనం, ఛేదనానికి సంబంధించిన సమస్యలు.
3. **బహుపదులు:** వర్గ బహుపదులు–రేఖాచిత్రాలు, వర్గ, ఘన బహుపదుల గుణకాలకు, శూన్యాలకు మధ్య సంబంధం. బహుపదుల భాగహార నియమ సమస్యలు.
4. **రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత:** గ్రాఫ్ పద్ధతి, ప్రతిక్షేపణ పద్ధతి, చలరాశి తొలగింపు పద్ధతుల ద్వారా రేఖీయ సమీకరణాల జత సాధన కనుక్కొనే సమస్యలు.
5. **వర్గ సమీకరణాలు:** వర్గ సమీకరణాన్ని సాధించే సమస్యలు, గ్రాఫ్ పద్ధతి, కారణాంక పద్ధతి, వర్గాన్ని పూర్తి చేయడం ద్వారా సాధించే పద్ధతి, వాటి అనువర్తన సమస్యలు.
6. **శ్రేఢులు:** nవ పదం, n పదాల మొత్తం కనుక్కొనే అంకశ్రేఢి, గుణశ్రేఢి సమస్యలు.
7. **నిరూపక రేఖాగణితం:** రెండు బిందువుల మధ్య దూరం, విభజన సూత్రం, త్రిభుజ వైశాల్యం సూత్రాలపై ఇచ్చే సమస్యలు.
8. **సరూప త్రిభుజాలు:** ప్రాథమిక అనుపాత సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం, వాటి అనువర్తన సమస్యలు, రేఖాఖండాన్ని m:n నిష్పత్తిలో విభజించే నిర్మాణం.
9. **వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు:** వృత్తానికి స్పర్శరేఖలు గీసే నిర్మాణం, అల్ప, అధిక వృత్త ఖండ వైశాల్యాన్ని కనుక్కోవడం.
10. **క్షేత్రమితి:** ఘనాకార వస్తు సముదాయ ఉపరితల వైశాల్యం, ఘన పరిమాణం సమస్యలు.
11. **త్రికోణమితి:** త్రికోణమితి నిష్పత్తులు–సమస్యలు, త్రికోణమితీయ సమీకరణాలు–సమస్యలు.
12. **త్రికోణమితి అనువర్తనాలు:** త్రికోణమితి నిష్పత్తులను ఉపయోగించి శిఖరం, స్తంభం ఎత్తు, నది వెడల్పు, దూరాలు కనుక్కోవడం
13. **సంభావ్యత:** నాణేలు, పాచికలు, పేకముక్క కార్డులకు సంబంధించిన వివిధ రకాల ఘటనల సంభావ్యత సమస్యలు.
14. **సాంఖ్యక శాస్త్రం:** వర్గీకృత దత్తాంశం సగటు, మధ్యగతం బాహుళకాన్ని కనుక్కొనే సమస్యలు, ఓజీవ్ వక్రం నుంచి మధ్యగతాన్ని కనుగొనే గ్రాఫ్ సమస్య.


ప్రిపరేషన్ ఇలా..

- గత పబ్లిక్ పరీక్ష పత్రాలను పరిశీలించి ఎక్కువ సమస్యలు వచ్చే అధ్యాయాలు, వాటిలోని ముఖ్యమైన సమస్యలు, ప్రశ్నల సరళిని, మార్కుల వెయిటేజీని గుర్తించి ప్రిపరేషన్ ప్రారంభించాలి.
- ప్రతి అధ్యాయంలోని సూత్రాలు, నిర్వచనాలను ఒక నోట్‌బుక్‌లో రాసి పెట్టుకుని తరచూ చదువుకుంటూ ఉండాలి.
- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం లాంటి సులువైన అధ్యాయాల్లోని సమస్యలన్నింటిని ప్రాక్టీస్ చేయాలి. కష్టమైన అధ్యాయాల నుంచి కనీసం ముఖ్యమైన సమస్యలను సాధన చేయాలి.
- సీసీఈ విధానంలో గణితం విద్యా ప్రమాణాలైన సమస్య సాధన, కారణాలు చెప్పడం, నిరూపణ చేయడం, వ్యక్తపరచడం, అనుసంధానం, దృశ్యీకరణ, ప్రాతినిధ్యపరచడం విభాగాల కింద ప్రశ్నపత్రంలో ఇచ్చే ప్రశ్నల గురించి అవగాహన చేసుకోవాలి. ఇందుకోసం గణిత ఉపాధ్యాయుడి సహకారం తీసుకోవాలి.
- గ్రాఫ్, నిర్మాణం సమస్యలు, సిద్ధాంతాలు కచ్చితంగా వస్తాయి. వాటికి సంబంధించిన అన్ని సమస్యలను సాధన చేయాలి.
- ప్రతి అధ్యాయంలోని బిట్స్‌తోపాటు ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల గత ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయాలి.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి








ఇక్కడ రంగులలో ఉన్న బొమ్మల నీడలు రెండో వైపున ఉన్నాయి. దేని నీడ ఏదో కనుక్కుని జత కలపండి.

నాన్నా చెప్పవా?

గాలి కింది పొరల్లో ఓజోన్ ఉండటం మంచిది కాదా?

భూగోళాన్ని ఆవరించి ఉన్న వాతావరణాన్ని ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, ఐనో ఆవరణం అనే మూడు ప్రధాన భాగాలుగా విభజించారు. వీటిలో ట్రోపో ఆవరణం నేల నుంచి 10 మైళ్ల ఎత్తు దాకా వ్యాపించి ఉంటే, స్ట్రాటో ఆవరణం దీనిపై భాగంలో ఉంది. ఈ రెండు మండలాల్లోనూ ఓజోను ఉన్నప్పటికీ ట్రోపో ఆవరణంలోని ఓజోను జీవులకు హానికలిగిస్తే, స్ట్రాటో ఆవరణంలోని



ఓజోను మాత్రం మొత్తం జీవ జాతికి ఒక పెద్ద రక్షణ కవచంలా నిలుస్తోంది. మూడు ఆక్సిజన్ పరమాణువులతో రూపొందే ప్రత్యేకమైన ఆక్సిజన్ అణువునే ఓజోన్ అంటారు. భూగోళంపై 10 మైళ్ల ఎత్తు నుంచి మొదలు పెట్టి 30 మైళ్ల ఎత్తుదాకా ఉన్న వాతావరణంలో పెద్ద మొత్తంలో ఉన్న ఓజోన్ వాయువు సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల వంటి కొన్ని ప్రమాదకరమైన కిరణాలను అడ్డుకుని, మొత్తం ప్రాణికోటికి మేలు చేస్తోంది. ఒకవేళ ఓజోన్ వాయువు ఈ పని చేయనట్లయితే భూమిపై సంచరించే జీవులలో చర్మ క్యాన్సరు, కంటికి సంబంధించిన జబ్బులు, మరికొన్ని ఇతర వ్యాధులు అపారంగా పెరుగుతాయి. వ్యాధినిరోధక శక్తి బాగా దెబ్బతింటుంది. నేలపై పెరిగే సోయాబీన్ వంటి కొన్ని పంటలు బాగా దెబ్బతినడమే గాక, సముద్రంలో మొత్తం ఆహార చక్రాలకు మూలాధారమైన ఫైటో ప్లాంక్టన్ అనే చిరుమొక్కల పెరుగుదల కూడా బాగా తగ్గిపోతుంది. దాని పర్యవసానం జలచరాలపై చాలా తీవ్రంగా ఉంటుంది. ఆ విధంగా వాతావరణం పై పొరలోని ఓజోన్ వాయువు మన భూగోళానికి మేలు చేస్తుంటే, కింది పొరల్లోని ఓజోన్ వాయువు మాత్రం మనుషుల ఆరోగ్యానికి, పంటలకు హాని చేసే ఓ కాలుష్య కారకంగా నిలుస్తోంది. అయితే కింది పొరల్లో ఉన్నప్పటికీ, పై పొరలో ఉన్నప్పటికీ ఓజోన్‌కి సంబంధించిన రసాయనిక ధర్మాలలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

hippo
bridge
forest
finger
dragon
bicycle
cricket
booties

b	o	o	t	i	e	s	i	g
b	a	h	u	v	a	q	n	o
a	h	i	p	p	o	m	e	e
s	t	e	k	c	i	r	c	l
m	e	f	i	n	g	e	r	c
d	r	a	g	o	n	w	v	y
i	b	r	i	d	g	e	l	c
z	m	d	s	a	n	w	s	i
l	p	f	o	r	e	s	t	b



దారి చూపండి

బయట ఉన్న కాకరకాయ మధ్యలో ఉన్న ఉల్లి, టమాటా, వంకాయల దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి




చుక్కలు కలపండి.. రంగులు వేయండి



మీకు తెలుసా?

పులులు వేటాడటంకోసం సూర్యాస్తమయం కావాలని ఎదురుచూస్తాయి





దవడలకున్న అనుకూలత వల్ల పాములు తమ తలకన్నా పెద్ద జంతువులను కూడా తింటాయి.

అమెరికాలో సరస్సులో ఏటా ఈతగాళ్లకు దొరికే గోల్ఫ్‌బాల్స్ విలువ లక్షాయాభైవేల డాలర్లు



అలారం తయారు చేసిన తొలిరోజుల్లో కేవలం ఉదయం నాలుగు గంటలకు మాత్రమే మోగేది





యూత్ ప్యాకేజీ కోసం వచ్చి పాడలి మహిళలు

ప్రత్యేక గ్రీవెన్స్‌కు పోటెత్తిన నిర్వాసితులు

- యూత్ ప్యాకేజీ ఇవ్వడం లేదంటూ ఫిర్యాదు
- జేసీ చాంబర్ ఎదుట తోపులాట
- పోలీసుల రాకతో ప్రశాంతంగా వినతుల అందజేత

శ్రీకాకుళం పాతబస్టాండ్: కలెక్టరేట్‌లో శనివారం వంశధార ప్రాజెక్టు నిర్వాసితుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్‌సెల్ నిర్వహించారు. తమ సమస్యలు విన్నవించుకునేందుకు పెద్ద ఎత్తున నిర్వాసితులు, ముఖ్యంగా మహిళలు తరలిరావడంతో ఓ దశలో తోపులాట చోటుచేసుకుంది. చివరకు పోలీసులు రంగప్రవేశం చేయడంతో పరిస్థితి సద్దుమణిగింది. అనంతరం ఒక్కొక్కరూ వినతిపత్రాలు అందజేశారు. యూత్ ప్యాకేజీ, ఇల్లు, భూముల పరిహారం కోసం ఎక్కువ మంది ఫిర్యాదు చేశారు.

ఊడిపోయిన జేసీ చాంబర్ తలుపు..

జేసీ కార్యాలయం వద్ద సరైన ఏర్పాట్లు చేయకుండానే నిర్వాసితులకు గ్రీవెన్స్ నిర్వహించడంతో గందరగోళం ఏర్పడింది. వందలాది మంది ఒక్కసారిగా రావడంతో తోపులాట చోటుచేసుకుంది. వీరిని క్రమపద్ధతిలో ఉంచడంలో ఆర్ అండ్‌ఆర్ అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో ద్వారం వద్ద తలుపు ఊడిపోయింది. దీంతో స్పందించిన అధికారులు నిర్వాసితులకు టోకెన్ అందజేశారు. తర్వాత పోలీసులు వచ్చి వారిని క్రమంలో పెట్టి వినతులు సజావుగా అందేలా చేశారు.

నిర్వాసితులకు తప్పని ఇబ్బందులు..

తమ సమస్యలు తహసీల్దారు కార్యాలయాల్లో పరిష్కారం కాకపోవడంతో జిల్లా అధికారులకు విన్నవించేందుకు పెద్ద ఎత్తున నిర్వాసితులు తరలివచ్చారు. ఎక్కువ మంది హిరమండలంలోని ఇరపాడు, గార్లపాడు, చిన్నకొల్లివలస, బేరిజీ సెంటర్, తులగాం, పాడలి తదితర గ్రామాల నుంచి యువతతో పాటు వృద్ధులు, బాలింతలు, దివ్యాంగులు పెద్ద ఎత్తున వచ్చారు. 2015 డిసెంబర్ నాటికి 18 ఏళ్లు నిండాయని, తమంతా గ్రామంలోనే ఉన్నామని, అయినా వారికి ప్యాకేజీ అందడం లేదని వాపోయారు. గతంలో ప్యాకేజీ జాబితాలో పేర్లు ఉండేవని, వాటిని ఇటీవల తొలగించారని మరికొందరు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా రకరకాల సమస్యలతో నిర్వాసితులు దూర ప్రాంతాల నుంచి వచ్చి కలెక్టరేట్‌లో పడిగాపులు కాశారు.



జేసీ చాంబర్ ముందు గుమిగూడిన నిర్వాసితులు

గతంలో జాబితాలో పేరు ఉండేది



యూత్ ప్యాకేజీ జాబితాలో గతంలో నా పేరు ఉండేది. అయినా ఇప్పటి వరకు ఎటువంటి ప్యాకేజీ ఇవ్వలేదు. అన్ని అర్హతలు ఉన్నా పట్టించుకోకపోవడం అన్యాయం.

– బి.మాధురి, బాలింత, పాడలి గ్రామం

యూత్ ప్యాకేజీ ఇవ్వలేదు...



కన్నవారు, అత్తవారు ఒకే ఊరు. తల్లిండ్రులు ప్యాకేజీ జాబితాలో ఉన్నారు. వారి భూములకు పరిహారం ఇచ్చారు. నాకు అదే అర్హతపై యూత్ ప్యాకేజీ ఇవ్వాల్సి ఉన్నా ప్యాకేజీ ఇచ్చే సమయానికి నా పేరును తప్పించారు.

–ఎ.తవిటమ్మ, పాడలి కొత్తవీధి

అన్యాయం చేస్తున్నారు..



అధికారులు అర్హులందరికి యూత్ ప్యాకేజీ ఇస్తామని చెబుతున్నారు. ప్రతి వారు వచ్చి జాబితా రాస్తున్నారు. వచ్చిన వారందరికీ రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు ఇతర ఆధారాలు చూపుతున్నాం డబ్బులు మాత్రం అందడంలేదు. ఇది అన్యాయం.

– బి.హేమలత, పాడలి

ఆశ్రయం లేదు..

వంశధార ప్రాజెక్టులో భూములన్నీ కోల్పోయాను. సగం భూములకే పరిహారం ఇచ్చారు. ఇల్లు కట్టుకునేందుకు పరిహారం ఇవ్వలేదు. అర్హతలున్నా యూత్ ప్యాకేజీ వర్తింపజేయలేదు. చివరకు నిరాశ్రయురాలిగా మారాను.

–కె.రమణమ్మ, తులగాం

జెట్టీల నిర్మాణానికి చర్యలు



తీరప్రాంతాన్ని పరిశీలిస్తున్న డబ్ల్యూపీసీఓఎస్ ప్రతినిధులు

ఎచ్చెర్ల : బుడగట్లపాలెంలో జెట్టీల నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నామని డబ్ల్యూపీసీఓఎస్ ప్రతినిధులు పి.టి.జోయ్, పి.పి.శంకరరావులు తెలిపారు. శనివారం బుడగట్లపాలెం సముద్రతీర ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారులు చేపలు నిల్వ చేసుకునేందుకు వీలుగా జెట్టీలు నిర్మించనున్నట్లు చెప్పారు. దీనిలో భాగంగానే స్థల పరిశీలన చేశామన్నారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జేడీ వి.వి.కృష్ణమూర్తి, సర్పంచ్ అల్లుపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో మౌలిక వసతులపై ఆరా

జలుమూరు:

పాఠశాలల్లో మౌలిక వసతులపై విద్యాశాఖ ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి.పగడాలమ్మ తెలిపారు. శనివారం మండలంలోని చిన్నదూగాం, రాణా, లింగంనాయుడుపేట, మాకివలస ఎయిడెడ్ పాఠశాలతోపాటు తిమడాం పాఠశాలను పరిశీలించారు. తాగునీరు, మరుగుదొడ్లు, ప్రహరీ, ఆట స్థలం, వంట గదులపై ఆరా తీశారు. మధ్యాహ్న భోజనం నిర్వహణ, రికార్డులు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి విద్యా ప్రమాణాలను తెలుసుకున్నారు. దాతల సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేస్తున్న హెచ్ఎం డి.వి.రమణమూర్తిని అభినందించారు. ఆమెతోపాటు ఎంఈఓ బి.మాధవరావు, హెచ్ఎం రామారావు, మల్లేశ్వరరావు, పలువురు సీఆర్‌పీలు ఉన్నారు.



విద్యార్థులకు ప్రశ్నలు వేస్తున్న ఏడీ పగడాలమ్మ

నేడు జిల్లాస్థాయి స్విమ్మింగ్ పోటీలు

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లా జూనియర్, సబ్–జూనియర్ స్విమ్మింగ్ క్రీడాకారుల ఎంపికలు ఆదివారం జరగనున్నాయని శ్రీకాకుళం జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.ఎన్.ఎస్.వి.ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎస్.కాంతారావులు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని శాంతినగర్‌కాలనీలో ఉన్న జిల్లా క్రీడాప్రాధికార సంస్థ స్విమ్మింగ్ పూల్‌లో మధ్యాహ్నం 3.30 గంటల నుంచి ఈ ఎంపికల ప్రక్రియ ప్రారంభంకానుందని పేర్కొన్నారు. 2009 నుంచి 2012 మధ్య జన్మించిన బాలబాలికలు అర్హులని స్పష్టం చేశారు. ఫ్రీస్టైల్, బ్యాక్ స్ట్రోక్, బటర్ ఫ్లై విభాగాల్లో ఎంపికలు జరుగుతాయని పేర్కొన్నారు.

విజేతలకు ఈ నెల 29న జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు. పూర్తి వివరాలకు 95420 67966, 7989348581 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఆదిత్యున్ని దర్శించుకున్న ఇస్కాన్ బృందం

శ్రీకాకుళం సిటీ: అరసవల్లిలోని శ్రీసూర్యనారాయణ స్వామివారిని శుక్రవారం ఇస్కాన్ ఆధ్యాత్మిక గురువు (బెంగళూరు) సత్యగౌర దాస్ తన బృందంతో దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో వీరికి ఈఓ వి.శ్యామలాదేవి, అర్చకులు స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ విశిష్టతను వివరించి అనివెట్టి మండపంలో ఆశీర్వదించారు. స్వామివారి తీర్థప్రసాదాన్ని అందజేశారు.



ఇస్కాన్ బృంద సభ్యులను ఆశీర్వదిస్తున్న అర్చకులు

గణనాథుడొచ్చె.. సంబరం తెచ్చె

గణపతి నవరాత్రులు శుక్రవారం నుంచి వైభవంగా ప్రారంభమయ్యాయి. వాడవాడలా వివిధ ఆకృతుల్లో కొలువైన వినాయక విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. పెద్ద పెద్ద విగ్రహాలను ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేశాయి. గ్రామాల్లో సైతం అధిక సంఖ్యలో గణపతి మండపాలను ప్రజలు ఏర్పాటు చేసుకొని పూజలు చేస్తున్నారు. నవరాత్రుల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేయడంతో పట్టణాలు.. పల్లెలు సందడిగా కనిపిస్తున్నాయి.


రాజాంలో 50 అడుగుల వినాయక ప్రతిమ వద్ద భక్తుల పూజలు


పాలకొండలోని జట్టివారి వీధిలో విశ్వరూప గణపతి


నరసన్నపేట భవానీపురంలో తులాభారంలో ఉన్న వినాయకుడు


ఇచ్ఛాపురం మండలం కేశవరావుపేటలో పూజలు అందుకుంటున్న గణనాథుడు


శ్రీకాకుళంలోని చిత్తరంజన్‌వీధిలో పంచముఖ గణనాథుడు


వజ్రపుకొత్తూరు: కొత్తపేట పిల్లవారివీధిలో పూజలందుకుంటున్న విఘ్నేశ్వరుడు


ఎల్.ఎన్.పేట మండల కేంద్రంలో పూజలందుకుంటున్న వినాయకుడు


శ్రీకాకుళంలోని బ్యాంకర్స్‌కాలనీలో పరశురాముడు వేషధారణలో విఘ్నేశ్వరుడు


శ్రీకాకుళం రైతుబజారు వద్ద బాహుబలి వినాయకుడు


శ్రీకాకుళంలోని మంగువారితోటలో నాన్నకుప్రేమతో వినాయకుడు


కంచిలిలోని ఎస్‌బీఐ కూడలి వద్ద పూజలందుకుంటున్న గణపతి



టెక్కలి గొల్లవీధిలో వినాయకుడిని మోసుకువెళ్తున్న ఆంజనేయస్వామి


రేగిడిలో ఆకట్టుకుంటున్న పంచముఖ గణనాథుడు


ఆమదాలవలస: మెట్టక్కివలసలో రూపాయి నాణేల వినాయకుడు


వీరఘట్టం కూరాకులవీధిలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి


సారవకోటలోని బ్రాహ్మణ వీధిలో కొలువుదీరిన భారీ వినాయక విగ్రహం


హిరమండలం బ్యారేజీ సెంటర్‌లో నాగసర్పంపై కొలువుదీరిన గణపతి


ప్రత్యేక ఆకర్షణగా ఉన్న టెక్కలి రోటరీనగర్-1 వినాయకుడు


కవిటి: బొరివంక గోధుమనారు గణపతి వద్ద భక్తులు